నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | ఏప్రిల్ 09.2025 | www.navatelangana.com

ఉపాధి కూలీల డబ్బుల కోసం కూలీలు ఆందోళన

నవతెలంగాణ - మిడ్జిల్



రోజు కూలిని నమ్ముకుని బతుకుతున్న మాకు ఉపాధి పనులకు రోజు వెళుతున్న ఉపాధి కూలీ డబ్బులు రాక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు పనిచేసిన ఉపాధి కూలీల డబ్బులు ఎందుకు రావని కూలీలు నిరసన తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉపాధి కూలీలు డబ్బులు రావడం లేదని అధికారుల ఎదుట నిరసన చేశారు. ఉపాధి హామీ సిబ్బంది మస్టర్లు ఇవ్వడం లేదన్నారు. ఎంపీడీవో గీతాంజలి, ఏపీవో రాజేష్ చేరుకొని మస్టర్లు, డబ్బులు వచ్చే విధంగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు చేస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గత ఆరు నెలల నుండి రోడ్డుపైన మురుగునీరు వెళ్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గుండేడు గ్రామస్తులు మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి దృష్టికి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌విస్లావత్ వెంకట్ నాయక్ గుండెడు గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్‌సట్టి నరసింహారెడ్డి తీసుకువెళ్లారు.అధికారులు ఎన్నిసార్లు చెప్పినా కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో స్థానిక విలేకరులు పత్రికలో ప్రచురించినప్పటికీ కాంట్రాక్టర్ అధికారులు పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారు..దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జడ్చర్ల నియోజకవర్గంగానికి చెందిన కాంట్రాక్టర్ శివానంద స్వామికిఫోన్ చేయడం జరిగిందన్నారు. దానికి శివానంద స్వామి వారం రోజులలో వర్క్ స్టార్ట్ చేసి పది రోజులలోకంప్లీట్ చేస్తానని ఒప్పుకున్నారు. అదేవిధంగాఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు ఐదు లక్షల రూపాయలు బీసీ కాలనీలో ఐదు లక్షలకు సీసీ రోడ్డుకు మంజూరుచేశారు. గుండేడు గ్రామం తరపున ఎమ్మెల్యేకి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌విస్లావత్ వెంకట్ నాయక్ గుండెడు గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్‌సట్టి నరసింహారెడ్డి గ్రామ ఉప అధ్యక్షులు బోయ శ్రీనివాసులు మాజీ వార్డ్ మెంబర్ జి జంగయ్య ఎస్ మైలారప్ప గుడ్ల మల్లేష్ బి శేఖర్ కృతజ్ఞతలు తెలుపారు.

రిజర్వాయర్ నిర్వాసితులకు పునరావసం కల్పించండి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు పునరావాస పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, పార్కులను త్వరితగతిన పూర్తయ్యేలా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ పైపులైన్లు ఇచ్చిన గడువులోగా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని, రోడ్లు, డ్రైనేజీలు, సోక్ పిట్స్, ఎలక్ట్రిసిటీ మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్లాట్లకు అడ్డుగా వున్న ఎలక్ట్రిసిటీ పోల్స్ ను రిలోకేట్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ (ఎల్. ఎ.) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

సామాజిక అవగాహన ఎన్ఎస్ఎస్‌తోనే సాధ్యం

హన్వాడ : గ్రామాలలో సామాజిక అంశాలను రూపుమాపాలంటే ఎన్ఎస్ఎస్ తోనే సాధ్యమని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి నర్మదా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దాచుకపల్లి నాగిరెడ్డి తండా దయ్యాల మరితాండ తండాలలో ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ కార్యదర్శి నర్మదా ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అంజయ్య పాల్గొని మాట్లాడారు ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమం చాలా మంచిదని సమాజ సేవ వ్యక్తిత్వ వికాసం సేవా దృక్పథం తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గ్రామంలో ఉన్న సమస్యలపై అలాగే ఆధార్ కార్డు ఇతర సమస్యల గురించి సేవా కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు శ్రీనివాసులు, మార్కండేయ శ్రీవాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక వేసవి కాల శిబిరం ప్రారంభం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 7 రోజు ప్రత్యేక వేసవికాలం శిబిరం మంగళవారం గ్రామ కార్యదర్శి కె నర్మదా ప్రారంభించారు.ఈ 7 రోజులపాటు దాచ క్ పల్లి గ్రామం నాగిరెడ్డి తండా, దయ్యాల మర్రి తాండాను కార్యక్రమం కొనసాగుతుందని ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు తెలిపారు. గ్రామంలోని విధులను మరియు పాఠశాల ప్రాంగణంలోని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేసినట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా చుట్టుపక్కల నాలుగు గ్రామాల గురించి, తాండల గురించి చెంచుపెంటలోను ప్రజల సమస్యలు, వలసల గురించి దాచక్ పల్లిలో గల పిరమిడ్ ధ్యాన మందిరం గురించి వివరించారు. పాఠశాల హెడ్మాస్టర్ అంజయ్య పాఠశాలలో విద్యార్థులు పాఠశాల ప్రాంగణం, గ్రామంలో ఉండే సమస్యలను ముఖ్యంగా పాఠశాలలోనే విద్యార్థులకు ఆధార కార్డు సమస్యల గురించి సేవా కార్యక్రమాల గురించి వివరించారు.కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో పాల్గొనడం వలన సామాజిక బాధ్యత వ్యక్తిత్వ వికాసం పెంపకాన్ని పేర్కొన్నారు .కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ఈ శ్రీనివాసులు , ఎన్ మార్కండేయ, ఐ . శ్రీవాణి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్ డెస్క్

నవాబుపేట.. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని జెడ్పి సీఈవో వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు .మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు గురించి రాజీవ్ యువ వికాసం రుణాల దరఖాస్తుల గురించి సంక్షేమ పథకాల అమలు గురించి ఎంపీడీవో జయరాం నాయక్ తో సమీక్ష నిర్వహించి అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సమస్యలపై వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి వెనుకడుగు వేయకుండా వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీఓ భద్రనాయక్ ఏపీఓ జ్యోతి సూపరింటెండెంట్ గోవిందరెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల న్యాయవాదుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల న్యాయవాదుల సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అడ్ హాక్ కమిటీ సభ్యులైన సీనియర్ న్యాయవాది వి మహేశ్వర్ రెడ్డి, కాజా ఎసకరూద్దిన్ తెలంగాణ న్యాయవాదుల సంఘం ఆదేశాల మేరకు వారు నియమించిన ఎన్నికల అధికారులుగా వ్యవహరించి సభ్యులు ఎన్నిక తేదీ ప్రక్రియను ప్రారంభించి నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.అన్ని పోస్టులకుగాను ఒక్కొక్క నామినేషన్ రావడంతో మంగళవారం నామినేషన్ల పరిశీలించి అన్ని నామినేషన్లు ఆమోదం పొందడంతో సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎం ఏ మాలిక్ షాకీర్, ఉపాధ్యక్షుడిగా రాపోతుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సర్‌ఆఫ్ ప్రశాంత్, కార్యదర్శిగా ఎం రమేష్ ,కోశాధికారిగా వార్ల పాండు కుమార్ ,గ్రంథాలయ కార్యదర్శిగా పెండ్యాల విజయ్ కుమార్ ,క్రీడా కార్యదర్శిగా ఎం లక్ష్మీనారాయణ ,కార్యవర్గ సభ్యులుగా శంభూ శ్రీనివాస్ ,ఎం విజయ్ కుమార్, కొంగలి శ్రీకాంత్ ఎన్నికైనట్లు తెలిపారు ఎన్నిక అయినా సభ్యులందరూ ఈ నెల 11వ తేదీన గెలుపు పత్రాలు అందజేసి కమిటీ పేర్లను బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు పంపడం జరుగుతుందని తెలిపారు ఈ కమిటీ 12వ తేదీ నుండి మార్చి 31 వ వరకూ వరకు బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.

పౌష్టిక ఆహారంతోనే క్షయ వ్యాధి నిర్మూలన

నవ తెలంగాణ మిడ్జిల్

క్షయ వ్యాధి సోకినవారు పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు సూచించిన మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని డాక్టర్ శివకాంత్ అన్నారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార మద్దతు కార్యక్రమంలో భాగంగా. నిక్షేయా పోషణ్ యోజన వారి ఆధ్వర్యంలో మరియు లోక్ భారత్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి సహకారంతో 50 మంది టిబి వ్యాధిగ్రస్తులకు టిబి మందులు , పౌష్టికాహారం ఆహార పదార్థాలు 500 గ్రాములు మంచి నూనె. అందించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ అయుబ్ ఖాన్, యాసిన్ ఖాన్ సూపర్వైజర్స్ ప్రసాద్, సునాద టిబి ఇంచార్జ్ దేవయ్య, జంగయ్య, సంపత్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలు పూర్తి స్థాయిలో సర్వే చేయాలి

నవ తెలంగాణ-మహబూబ్ నగర్

పట్టణంలోని అతి పెద్ద కాలనీలైన పద్మావతీ, శ్రీనివాస కాలనీ లను పూర్తి స్థాయిలో సర్వే చేయాలని ఎన్జీవోల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడు పి.లక్ష్మీ నర్సింహులు ఆర్డీవో కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక పద్మావతీ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలనీలో అనేక ప్లాట్లు వివాదాస్పదంగా, మరికొన్ని ప్లాట్లు ఆక్రమణకు గురైనవని, అనేక సర్వే నెంబర్లు కోర్టు వివాదాల్లో ఉన్నాయని ఆయన అన్నారు.వీటన్నింటికి చాలా వరకు సర్వే ద్వారానే పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కాలనీల్లో మౌలిక సమస్యలు తీష్ట వేసుకున్నాయని, ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్లప్ప గౌడ్, పటేల్ సత్తయ్య, గోపాల్ రెడ్డి,రామచంద్రయ్య, అంజనాదేవి, పుల్లారెడ్డి, రాంచందర్, బాలయ్య, రాజసింహుడు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే విద్యా సంవత్సరానికి యూనిఫార్మ్స్ అందజేయాలి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

వచ్చే విద్యా సంవత్సరానికి 2025 26 జూన్ కల్లా ప్రతి పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసేటట్టు మహిళ సమాఖ్య అధికారులకు నవాబుపేట ఎంఈఓ నాగ్య నాయక్ సూచనలు చేశారు. విద్యార్థులకు యూనిఫార్మ్స్ సరైన సమయంలో అందజేస్తేనే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఇచ్చిన గడువులోగా దుస్తులను కుట్టి ఆయా పాఠశాలలకు అందజేసేయాల చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం జీవరత్నం ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గృహిణులపై గుదిబండ

- వంట గ్యాస్ మంట
- మోడి ఇచ్చినదాని కంటే పెంచిన భారం
- ఉమ్మడి జిల్లాలో బారం రూ. మూడు కోట్లకు పైనే

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎన్నికలకు ముందు ప్రజలకు పన్నులు వేయబోం అన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.సంక్షేమ పథకాల సంగతటుంచితే... ఉన్న పథకాలపై బారాలు మోపుతున్నారు.మహిళలు అంటేనే బీజేపీ ప్రభుత్వానికి గిట్టడం లేదు. సోమవారం బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధర నెలకు రూ. 50లు పెంచింది.ఇప్పటి వరకు ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద గ్యాస్‌బండ ఒకదానికి రూ. 500లకు లభించేది. వీరు ఇక నుంచి రూ. 550 చెల్లించాల్సింది. దీపం, సాధారణ కోటా లబ్ధి దారులు సైతం పెంచిన ధర చెల్లించాల్సింది. దీనివల్ల 5,69,097 మంది లబ్ధిదారులు ఉన్నారు.పెంచిన ధరతో వీరిపై నెలకు రూ. 2,84,54,850 లు అదనంగా బారం పడుతుంది. ఉజ్వల పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లాలో 40,098 మంది వినియోగ దారులు ఉన్నారు.దీపం పథకం కింద 44,445 మంది సాదారణ లబ్దిదారులు 2,16,651 మంది ఉన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉజ్వల పథకం కింద 21,663 మంది లబ్దిదారులు ఉన్నారు. దీపం కింద 19,602 మంది సాధారణ కోట కింద 45,389 మంది ఉన్నారు. వనపర్తి జిల్లాలో ఉజ్వల పథకం కింద 11,797 మంది, దీపం పథకం కింద 8,321సాధారణ పథకం కింద 11,264 మంది ఉన్నారు. గద్వాల జిల్లాలో ఉజ్వల పథకం కింద 15,098 మంది ఉన్నారు. దీపం పథకం కింద 18,148 మంది సాదారణయ లబ్దిదారులు మొత్తం 29,182 మంది ఉన్నారు.నారాయణపేట జిల్లాలో ఉజ్వల పథకం కింద 13,115 మంది లబ్దిదారులు దీపం పథకం కింద 63,060 మంది సాధారణ లబ్దిదారులు 11,264 మంది ఉన్నారు. వీరందరిపై సుమారు ప్రతినెలకు 3 కోట్ల భారం పడనున్నది.



మోడీ
తెలంగాణ ప్రజలకు ఇచ్చిన దానికంటే పెంచిన బారాలే ఎక్కువగా ఉన్నాయి. పెట్రో ధరలు నెలకోసారి పెంచడంతో ప్రయాణమే బారంగా మరడం, పెట్రో ధరల పెంపుతో నిత్యవసర సరుకుల ధరలు నింగి నంటుతున్నాయి. ఎన్నికలకు ముందు సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలను ఆదుకుంటామని బీజేపీ వాగ్దానం చేసింది.సంక్షేమ పథకాల మాటేమో గాని మోడి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర గృహిణులకు గుదిబండగా మారింది. గ్యాస్ బండకు రూ. 50లు పెంచడంతో నెలకు రూ. సుమారు మూడు కోట్లకు పైగానే గృహిణులపై బారం పడుతోంది.ఇప్పటికే వంట సరుకుల ధరలు పెరిగి బారంగా మారిన పేదల బతుకులు గ్యాస్ బండ ధర పెంచడంతో సామాన్యుల బతుకులు అతలాకుతలం అవుతాయి. వెంటనే పెంచిన ధరలు తగ్గించపోతే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని మహిళా సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

పెంచడం సమంజసమే

శాంతికుమార్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి ,మహబూబ్‌నగర్

అంతర్జాతీయ మార్కెట్‌లో చములు ధరలు నలకడగా లేవు. అక్కడ పెరగడం వల్ల రూపాయి విలువ తగ్గింది. అందుకే మన ప్రభుత్వం రూ. 50కి పెంచింది. గతంలో వెయ్యి ఉన్న గ్యాస్ ధర 200లకు తగ్గించింది. ఇప్పడు రూ. 50 పెంచడం న్యాయసమ్మతమే.

భారాలు వేయరాదు.

మోడి పెంచిన గ్యాస్ ధరలు తగ్గించకపోతే ప్రజల అగ్రహానికి గురికాక తప్పదు. ముఖ్యంగా భారత్ వెలిగిపోతుందని చెబుతున్న మోడి మహిళలపై బారాలు వేయడం సరికాదు.కేంద్ర బడ్జెట్‌లో మహిళలకు నిధులు కేటాయించక పోయిన సరే..కాని కనీసం వారికి వంటింట్లో బారం లేకుండా చూడాలి. లేనిచో ప్రజలు క్షమించరు.

పద్మ ఐద్వా జిల్లా కార్యదర్శి, వనపర్తి

పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

గ్యాస్ ధర రూ. 50 పెంచడ సరికాదు. ఇప్పటికే వంటింటి సరుకు ధరలు పెరిగి ఇంటిని నడపడానికి ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఈ బారం మరింత కుంగదీయనుంది. బీజేపీ ప్రభుత్వానికి మహిళలు అంటేనే గౌరవం లేకుండా పోయింది. వెంటనే పెంచిన ధరలు తగ్గించాలి. లేనిచో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదు.

నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి, గద్వాల

గ్యాస్ ధరలు పెంచడం బావ్యం కాదు

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి గ్యాస్ ధరలను పెంచి మహిళలకు అన్యాయం చేస్తోంది. మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోయినా...పర్వా లేదు.కాని భారాలు వేయరాదు. లేనిచో తెలంగాణ ప్రజలు మోడీని క్షమించరు.

శాంతికుమారి, మాజీ జడ్పీ చైర్మెన్ నాగర్‌కర్నూల్ జిల్లా

జ్ఞాన తెలంగాణగా మారుస్తాం

- రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్
- విద్య . స్కిల్ డెవలప్మెంట్ పైన ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- పభుత్వ ఉద్యోగాలకు పోటీపడే యువతకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ -మహబూబ్ నగర్



దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపొందించబడుతుందని జ్ఞాన మేధావుల ఆలోచన అనుగుణంగా, ముల్కి ఉద్యమ స్పూర్తితో రాబోయే రోజుల్లో జ్ఞాన తెలంగాణగా ఈ రాష్ట్రం రూపొందించబడుతుందని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి విలేకరులతో మాట్లాడినాడు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భించిన పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంతో పాటు ఈ జిల్లాలో కూడా ప్రభుత్వ కొలువుల కోసం తాపత్రయపడే యువతకు నాణ్యమైన ఉచిత శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగుల్లో సాధించే విధంగా మా ప్రోత్సాహం ఉంటుందని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా స్థానిక ఎమ్మెల్యే చొరవతో పోలీస్ శాఖలో ఎస్సై కానిస్టేబుల్ ఉచిత శిక్షణ వెంటనే ప్రారంభిస్తున్నామని దీనితో పాటు వీఆర్వో వీఆర్ఏ గ్రూప్ 1 గ్రూప్ 2 సెక్షన్లు కూడా ఇక్కడనే ఉచితంగా శిక్షణ అందిస్తామని తెలిపారు. గ్రంథాలయాలంటే ఒక జ్ఞాన కేంద్రాలుగా రూపొందించేందుకు ఆలోచనలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచాలనే ఉద్దేశంతో మహబూబ్ నగర్ ఫస్ట్ పేరుతో నిరుద్యోగ యువతకు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ద్వారా ఈ నెల 16 నుంచి ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు నిష్ణార్థులైన అధ్యాపకులను నియమించి ఉత్తమమైన శిక్షణ ఇస్తామన్నారు. అలాగే ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన టెట్ మరియు డీఎస్సీ పరీక్ష కోసం, వీఆర్ఎ, వీఆర్ఓ, గ్రూప్ 1 2 3 4 వంటి ఉద్యోగాలకు ఉచిత శిక్షణ నిరంతర ప్రక్రియగా కొనసిగిస్తామని ఆయన తెలిపారు. అంతకుముందు పాత్రికేయ మిత్రులకు మహబూబ్ నగర్ ఫస్ట్ ద్వారా ఉద్యోగార్థులకు శిక్షణ ఇచ్చే శిక్షకులు రవికుమార్ లోకై (అర్థమెటిక్స్) , గాది బాలరాజ్, (గణిత శాస్త్రం), నాని యాదవ్(అర్థమెటిక్స్), బి రాజేంద్ర చారి , (ఇంగ్లీష్) లను పరిచయం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఫస్ట్ కోచింగ్ సెంటర్ అడ్మిషన్ ఫాంను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పాల్గొన్నారు.

పేదవాడి కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిఅన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోడూర్ గ్రామం ఎస్.సి.కాలనీలో రేషన్ కార్డు లబ్ధిదారుడు హెచ్.గోపాల్, భార్యసత్తమ్మల. ఇంట్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్న బియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు. లబ్ధిదారులు హెచ్.గోపాల్ ను సన్నం బియ్యం నాణ్యత ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ కి బదులు సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు.దొడ్డు బియ్యం తినేవారా అని అడిగారు.ఇప్పుడు సన్న బియ్యం ఎలా ఉంది అని అడిగారు.బాగుంది మేడం అని గోపాల్ అన్నారు.కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.తాను తన భార్య ,ముగ్గురు కుమారులు, ఒక కూతురు మొత్తం 6 గురు కుటుంబ సభ్యులు అని గోపాల్ కలెక్టర్ కు తెలిపారు.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ప్రతి ఒక్కరూ రేషన్ షాప్ ల ద్వారా తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు లబ్ధిదారుల జాబితా లో గోపాల్ భార్య సత్తమ్మ పేరు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా రేషన్ షాప్ ల ద్వారా రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో మొత్తం 506 చౌక ధరల దుకాణాల ద్వారా 5228 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . కోడూర్ గ్రామం లో సన్న బియ్యం పంపిణీపై వారి ఇంట్లో భోజనం చేసి లబ్ధిదారుల తో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు. కోడూర్ గ్రామంలో 761 రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి టి. వెంకటేష్,జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్,తహశీల్దార్ సుందర్ రాజ్,ఎం.పీడీఓ కరుణ శ్రీ సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పథకాల అవగాహనపై పాదయాత్ర.

బాలానగర్: బాలానగర్ మండలం పరిధిలోని పెద్ద రేవెల్లి గ్రామంలోని వివిధ తండాలలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేపడానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు.జై బాపు. జై భీం. జై సంవిధాన నందు బాగంగా బాలానగర్ మండలంలోని ఉమ్మడి పెద్దరేవల్లి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులుఈ కార్యకంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద రేవెల్లి గ్రామానికి చెందిన సాధు వెంకటరెడ్డి. మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి. కె ఎస్ ఆర్ కట్ రెడ్డి. పెదరవెల్లి గ్రామానికి చెందిన యాదయ్య గౌడ్ , యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనాథ్ నాయక్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల మహేష్ జిల్లా కాంగ్రెస్ యువజన ప్రధానకార్యదర్శి సురేష్ యాదవ్ మాజీ సర్పంచ్ సోమ్లు నాయక్ ,సీనియర్ నాయకులు హతీరామ్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భద్రు నాయక్ బీసీ సెల్ అధ్యక్షులు యదయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో..
బంగారు మైసమ్మ బోనాలు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

రాజాపూర్ మండల పరిధిలోని ఇదిగానిపల్లి గ్రామంలో మంగళ వారం బంగారు మైసమ్మ అమ్మవారి బోనాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.పోతురాజుల విన్యా సాలతో మహిళలు నైవేద్యంతో కూడిన బోనాన్ని అమ్మవారికి సమర్పి ంచి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో ఇదిగానిపల్లి ప్రజలతో పాటు, పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు,గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.



IN THE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: MAHABUBNAGAR
O.S.No. 154 of 2020

Between:
Union Bank of India (Erstwhile Andhra Bank), Bhageeratha Colony Branch, Mahabubnagar rep. by its Manager ....Plaintiff

And

Kuppireddy Rajamalla Reddy ....Defendant

To.
Kuppireddy Rajamalla Reddy S/o K.Bucha Reddy, age: Major, Occupation; Business R/o H.No.1 31, Madhigatla Village, Bhootpur Mandal, Mahabubnagar District.

Take notice that the above suit filed by the plaintiff against you for recovery of Rs.87,526-00 with interest and costs and it is posted for your appearance on 22-04-2025 at 10:30 A.M. You may therefore, appear on the above said date in person or through an Advocate duly instructed without fail. If you fail to appear the suit will be heard and decided as ex-parte.

(By order of the Court)
Sri **N.BAL REDDI**
B.Sc., LL.B.,
Advocate H.No.1-6-61//C/10,
Telangana Colony,
Behind Zilla Parishad
Subhashnagar,
Mahabubnagar.
Mobile No.94403 48898

ప్రజల్లోకి జై బాపు..జై భీమ్..జై సంవిధాన్

నవతెలంగాణ మహమ్మదాబాద్



దేశ ఉజ్వల భవిష్యత్ కోసం జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని డిసిసి ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ లు అన్నారు.మండలంలోని చౌదర్పల్లి,పెద్ద తాండ, మంగంపేట్ లొ జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,మాజీ సర్పంచ్ రామ్ లాల్, నాయకులు సుంకి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముకుందం,ఈ పవన్ కుమార్, ఆనంద్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఆది నాయకత్వం , ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న1. జై బాపు..2. జై భీమ్..3. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా డిసిసి అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి గారి ఆదేశాలతో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సూచనతో గారి సోదరుడు జిల్లా మాజీ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అధ్యక్షతన రాజాపూర్ మండల పరిధిలోని చొక్కంపేట గ్రామంలో పాదయాత్ర చేశారు. గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు కాంగ్రెస్ అభిమానులు గ్రామస్తులు తెలిపారులు.

పసికందు మృతిపై విచారణ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పసికందు మృతి ఘటనపై మంగళవారం జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన బాధిత మహిళను పరామర్శించి కుటుంబ సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమరచింత మండలం చంద్రఘడ్ గ్రామానికి చెందిన ఓ గర్భిణికి అర్ధరాత్రి పురిటి నొప్పులు రాగా అమరచింత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సాధారణ కానుపు కోసం ప్రయత్నం చేశారు. కాగా పసికందు తల ముందు రాకుండా కాళ్లు రావడంతో వైద్యులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. అక్కడి వైద్యులు పరిశీలించి జిల్లా ఆసుపత్రికి రె ఫర్ చేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే పసికందు మృతి చెందినట్లు గుర్తించి ఆపరేషన్ చేసి మృత శిశువును తీసినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి శ్రీనివాసులు తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మేఘారెడ్డి

నవతెలంగాణ- వీపనగండ్ల

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మేఘారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని గోపాల్దిన్నె రిజర్వాయర్ పంప్ హౌస్‌లో నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం పంప్ హౌస్ పరిశీలించినట్లు తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్లో నీరు తగినంత ఉందని , అవసరమైతే జూరాల ప్రాజెక్టు నుండి నీటి విడుదల కోసం సంబంధిత అధికారులను కోరనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అమిత్ కుమార్ తదితరులు ఉన్నారు .

పెంచిన సిలిండర్ ధరలు తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జబ్బార్



నవతెలంగాణ -వనపర్తి

పెంచిన సిలిండర్ ధరను తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి.జబ్బార్ డిమాండ్ చేశారు. సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బ్యానర్లు పట్టుకొని సోమవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సీపీఎం టౌన్ కార్యదర్శి పరమేశ్వర ఆచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.జబ్బార్, ఎ.లక్ష్మీ పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని హితవు పలికారు. దేశంలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన పెట్రోల్ డీజిల్ గ్యాసు ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ ఇప్పుడు ఏకంగా సిలిండర్‌పై రూ.50 పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. పేద ప్రజలు పనులు లేక కూలీ దొరకక నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానంటి కొనలేని, తినలేని పరిస్థితిలో ఉన్న ప్రజలకు ఇప్పుడు సిలిండర్‌పై ఏకంగా రూ.50 పెంచి పేద ప్రజల నడ్డి విరిచేలా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజల సమకూర్చి నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు జి.మదన్, ఏ.రమేష్, ఎల్.బీసన్న, ఎస్.రాములు, జి.బాలరాజు, మంద మన్యం, రత్నయ్య, సి. పుల్లయ్య, గొర్ల భాస్కర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్ క్రమశిక్షణ నేర్పిస్తుంది

- ఎస్సై నరేందర్



నవతెలంగాణ-ఆత్మకూరు

స్కౌట్ క్రమశిక్షణ నేర్పిస్తుందని ఎస్సై నరేందర్ తెలిపారు. పట్టణంలోని శ్రీవాణీ ఉన్నత పాఠశాలలో హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ నిర్వహించిన క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్కౌట్స్ మంచి క్రమశిక్షణతో పాటు ఆత్మస్థైర్యం, సేవాగుణం నేర్పిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్స్ అందేశారు. ఆలాగే యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆకాడమిక్ అడ్వైజర్ విశ్వేశ్వర్,డా. రాములు, ప్రిన్స్‌పాల్ లత, గంగాధర్, అభిలాష , హిందుస్థాన్ స్కౌట్స్ స్టేట్ సెక్రెటరీ సంజీత్ నాయుడు, క్యాంప్ ఆఫీసర్స్ హరీ కృష్ణ, రాము నాయక్, స్కౌట్స్ మాస్టర్ రాఘవేంద్రవిద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ



నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని మియాపూర్, వెలగొండ , దగడపల్లి, చిన్నమారు గ్రామాల్లో మంగళవారం మండల రెవెన్యూ అధికారి రాములు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ , మాజీ సర్పంచులు బీచుపల్లి యాదవ్ రంజిత్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపటిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు నాయకులు తేజ రెడ్డి వడ్డేమాన్ బిచ్చన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊర చెరువులో మొసలి సంచారం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రం సమీపంలో ఉన్న ఊర చెరువులో మొసలి సంచరిస్తోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చెరువులో మొసలి సంచారాన్ని గమనించిన స్థానికులు గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు పశువులను నీళ్ల తాపడానికి వెళ్ళినప్పుడు, మత్స్య కార్మికులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పిల్లల ఎదుగుదలకు మొదటి రెండేళ్లు కీలకం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- కొత్తకోటలో పోషణ్ అభియాన్ పరిశీలన



నవతెలంగాణ- వనపర్తి

పిల్లలు పుట్టిన తర్వాత తొలి 2 ఏండ్లు కీలకమని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మండల కేంద్రంలోని దండుగడ్డ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తూ తల్లీబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువు, ఎత్తు చూసి తల్లిదండ్రులకు తెలియజేయాలని అంగన్‌వాడీ సిబ్బందికి ఆదేశించారు. గర్భిణీ లు తమ ఆరోగ్యం పై దృష్టి సారించి హిమోగ్లోబిన్ శాతం మెరుగు పరచుకోవాలన్నారు. కుటుంబ సభ్యులు సైతం తమ ఇంట్లో గర్భిణులకు పోషకాహారాన్ని అందించి, ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే పట్టాలని, అలా ఇవ్వాలంటే తల్లి కూడా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు రోగాల బారిన పడకుండా పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.

బియ్యం పంపిణీ పరిశీలన

కొత్తకోట మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని సూచించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్లరేషన్ కార్డు దారు లందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. కొత్తకోట భగీరథ చౌరస్తాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వరి కొనుగోలు కేంద్రంలో వచ్చే రైతులకి అన్ని రకాల ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉం చాలన్నారు. నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యా న్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చి నప్పటి నుంచి ఎప్పటికప్పుడు తేమ శాతం రిజిస్టర్లలో రాయాలన్నారు. ధాన్యంలో తాలు తొలగించేందుకు ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ శ్రీనివాసులు, సహకార శాఖ సిబ్బంది నరేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

దళిత కుటుంబంతో సహపంక్తి భోజనం



కొత్తకోట మండల పరిధిలోని ముమ్మాల్లపల్లి గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అడ్డాకుల చరమందా, లక్ష్మి ఇంటిని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం అందిందా లేదా అని ఆరా తీశారు. అప్పటికే సన్న బియ్యం తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేసిన కలెక్టర్ 19వ నెంబర్ రేషన్ షాపును తనికీ చేసి సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్సీ.ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు నాగరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు రూ.600 ఇవ్వాలి

- తె.వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



నవతెలంగాణ-వీపనగండ్ల

ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు రోజు600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి సమస్యలను అడిగి ఆయన తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కొంత మందికి మాత్రమే పనులు కల్పిస్తున్నారని కొంతమంది పేర్లు ఆన్లైన్లో తీసుకోవడం లేదని నెపంతో వారికి పనులు కల్పించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా నిబంధనలు తీసుకొచ్చి, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. నిబంధనలను తొలగించి అందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఎంతమంది కూలీలు పనిచేస్తారు ఎంత మందికి పనులు కల్పించాలని ఉపాధి అధికారులు పరిశీలించి, కూలి పనులకు వెళ్లే ప్రతి కూలికి ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, టెంట్లు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, ఇవ్వకుండా ఎలాంటి వసతులు కల్పించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ. 300, నుంచి రూ.307కు పెంచిందన్నారు. పెరిగిన నిత్యవసర ధరలతో ఈ కూలి గిట్టుబాటు కాదని రోజు కూలి రూ.600 చెల్లించాలని, ప్రతి కూలికి100 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శంకర్ తదితరులు ఉన్నారు.

తరగతి గదుల మరమ్మతు త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-మదనాపురం

తరగతి గదుల మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న నూతన గదులను పరిశీలించారు. అనతరం కలెక్టర్‌మాట్లాడుతూ గదుల నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మించాలని పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి,రాజేశ్వరి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ -మదనాపురం

మండలం తిరుమలయ్యపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మండల నాయకుడు వంగూరు రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సహకారంతో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బాబు గౌడ్, వెంకటేశ్వర్లు, మండల నాయకులు కురుమన్న ఆంజనేయులు, బురాన్, వడ్డే రాజు, చంద్రన్న గౌడ్,రమేష్,కొండన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజని



నవతెలంగాణ- వనపర్తి

విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయ మూర్తి వి.రజని అన్నారు. మంగళ వారం పాన్‌గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మైనర్ బాలికల అంగీకారంతో చేసిన పెళ్లిలు చట్ట ప్రకారం చెల్లవ న్నారు. పెళ్లి చేసుకున్న వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు అవుతుందన్నారు. బాలిక అనుమతితో శారీరకంగా కలిసినా అత్యాచారం కింద కేసులు నమోదు అవుతాయన్నారు. అనంతరం వివిధ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం.రఘు, ప్రధానోపాధ్యాయురాలు హేమలత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రానికి చెందిన మధుగని రాముడు పెంటమ్మ కుమారుడు మధుగాని నరేష్ ఇటీవల నీటిపారుదల శాఖలో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించారు. మంగళవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో నరేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ నరేష్ కష్ట పడి చదివి ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారని అభినంధించారు. ఈ కార్యక్రమంలో త్యాగం కురుమయ్య యాదవ్, ఎత్తం కృష్ణయ్య యాదవ్, బత్తుల యాదయ్య మల్లన్న యాదవ్, ముంత కృష్ణయ్య యాదవ్, వెంకటయ్య, మరదని వీరబాబు యాదవ్, మధుగాని బాలరాజు యాదవ్, ఎంఆర్ కె, ముంత శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల



నవతెలంగాణ-మదనాపురం

వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న అంబలి కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచాల యుగేందర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూషా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు.మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామానికి రాచాల వచ్చిన సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, రాష్ట్ర కార్యదర్శి వివి.గౌడ్, మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు,మండల కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, శేఖర్, గ్రామస్తులు బాలేమియా, కుర్మయ్య, ఖాజా, మొగులయ్య, మురళి, మహేష్, పెంటన్న,శివ, బాలరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ 60 కోచింగ్‌కు విద్యార్థి ఎంపిక

నవ తెలంగాణ- వీపనగండ్ల



హైదరాబాదులో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూపర్ 60 ఫ్రీ కోచింగ్‌కు వీపనగండ్ల జడ్పీబాలుర ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి మనోజ్ ఎంపికైనట్లు హెచ్ఎం భానుప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షకు 300 మంది విద్యార్థులు హాజరు కాగా 60 మంది ఎంపికయ్యారన్నారు. మనోజ్ 60 మార్కులకు గాను40 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంకు సాధించి సూపర్ 60 ప్రోగ్రాం కు ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చిట్టెమ్మ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిమనోజ్‌ను అభినందించారు.

అధ్వానంగా రహదారి



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. గత కొంతకాలంగా రహదారిపై కంకర లేచి గుంతలమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రోడ్డు మరమ్మతు చేపట్టాలని సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదంటున్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

3

బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

ఎమ్మెల్యే హామీతో రిలే నిరాహార దీక్షలు విరమణ



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని కారువంగ గ్రామంలో పల్లె దావకాన పూర్తయి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ ప్రారంభించక పోవడంపై కారువంగ గ్రామంలోపల్లె దావకానను ప్రారంభించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలను మంగళవారం మండల అధికారులు దీక్షా శిబిరానికి చేరుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి ఫోన్‌లో త్వరలోనే పల్లె ధావకానాలను ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ మేరకు సీపీఐ(ఎం) నాయకులు రిలే నిరాహార దీక్షలను విరమించి నట్లు మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్ తెలిపారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జంగయ్య, ఎంపీఓ వెంకట్ తదితర మండల అధికారులు సీపీఐ(ఎం) నాయకులకు నిమ్మరసాలిచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మహిళలు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్‌కర్నూల్ జిల్లా నాగనూలు కస్తూర్బా గాంధీ పాఠశాలలో యామిని అనే 9వ తరగతి విద్యార్థిని స్టడీ హవర్స్‌కు లేటుగా వచ్చిందని 3గంటల పాటు నిలబెట్టిన ఇంగ్లీష్ టీచర్ కళ్యాణి వాటర్ తాగనీయకుండా, బాత్రూం కూడా వెళ్ళనీయకుండా పనిష్మెంట్ ఇచ్చిందని విద్యార్థిని యామిని మనస్థాపానికి గురై చేయి కోసుకున్న ఘటనపై మంగళవారం నాగర్‌కర్నూల్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని శోభారాణితో కలిసి డీఈఓ ఏ.రమేష్ కుమార్ ఘటనపై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులతో విచారణ జరిపారు. విద్యార్థినులను కలిసి ఉపాధ్యాయురాలి తీరు విద్యార్థులతో ప్రదర్శిస్తున్న తీరుపై ప్రశ్నించారు. చేపట్టిన సమగ్ర విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించామని తెలిపారు. ముందుగా సంఘటనకు కారకురాలైన ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణికి షోకాజ్ నోటీస్ జారీ చేశామని డీఈఓ ఏ.రమేష్ కుమార్ తెలిపారు.

'మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై గురుస్వామి అన్నారు. మంగళవారం తాడూరు మండల కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో ఎస్సై చేతుల మీదిగా భీమ్ దీక్ష ముగింపు సభ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చెడు అలవాటులను దరిచేరనివ్వకూడదన్నారు. యువత క్రమశిక్షణతో మంచి మార్గంలో నడిచినప్పుడే మంచి సమాజం నిర్మాణం అవుతుందని సూచించారు. అదేవిధంగా జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివ శంకర్ మాట్లాడుతూ ఈనెల 13న తలకొండపల్లిలో భీమ్ దీక్ష ముగింపు ఉండనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మండలం నుంచి ప్రజలు రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ధర్మ రాజ్, సంపత్ కుమార్, రాము, తాడూరు మండల స్వేరోస్ నాయకులు ఆంజనేయులు, రమేష్, రామకృష్ణ, జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

'దప్పిక తీర్చేందుకే మినీ వాటర్ ట్యాంక్'



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో వేనెపల్లి నరసింహారావు, లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులైన వేనపల్లి గణేష్ రావు, సురేష్, రమేష్ ముందుకొచ్చి పాఠశాలలో చదువుకునే విద్యార్థుల దప్పిక తీర్చేందుకే మినీ వాటర్ ట్యాంక్ నిర్మించామని వారు తెలిపారు. 30ఏళ్ల నుంచి ప్రజలకు ఎంతగానో సేవలందించిన మా అమ్మానాన్న పేరు మీద గుర్తుండే విధంగా లక్ష 5 వేల వ్యయంతో మినీ వాటర్ ట్యాంక్‌కి సంబంధించిన పైప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. భూ పోరాటంలో నడుం బిగించి పేదలకు పంపిణీ చేయడంలో మా నాన్నగారి పాత్ర కీలకమన్నారు. సర్పంచ్ పదవులు ఉన్నప్పుడు పేదలకు సేవలు అందించిన ఘనత నరసింహారావు కుటుంబానికి ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కేవీఎస్.రెడ్డి, అధ్యక్షులు మండల పండిత్ రావు, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మంద రాజేందర్ రెడ్డి, హమీద్, హరినాథ్, రాజా రంగా రావు, సీపీఐ(ఎం) కార్యదర్శి బాలస్వామి, సీఐటీయూ నాయకులు శివ రాములు, సూర్య నాయక్, బాలస్వామి గౌడ్, సత్యం, రజియా బేగం, మురళి, వెంకట స్వామి, నిరంజన్, ఎంఈఓ మురళి మోహన్ చారి, హెచ్ఎం సుదర్శన్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్రీడల వల్లనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం : ఎస్సై



నవతెలంగాణ - తెలకపల్లి

క్రీడల వల్లనే మానసి కొల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని స్థానిక ఎస్సై బి.నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సీఎల్ఆర్ విద్యాసంస్థ మాజీ డైరెక్టర్ ఉంద్యాల నరేందర్ రెడ్డి స్మారకార్థం మండల స్థాయి బ్యాట్మింటల్ పోటీలను మండల కేంద్రంలోని కేఎల్ఆర్ గార్డెన్స్‌లో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. నిర్వాహకులు వి.రాజ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మండలస్థాయి పోటీలకు 14 టీంలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుఖ జీవన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, ప్రణవ్ కుమార్ రెడ్డి, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'కూలీలు కొలతల ప్రకారం పని చేయాలి'



నవతెలంగాణ - ఊరుకొండ

జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు కొలతల ప్రకారం పని చేస్తే దినసరి కూలీ రూ.300 వస్తుందని ఎంపీడీవో ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఊరుకొండ మండలం ఊర్కొండపేట గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద కూలీలు పనిచేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనిని సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, కనీస అవసరాలైన తాగునీరు, నీడ కొరకు టెంట్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఉదయాన్నే పనికి రావాలని, ఎండలో తిరగకుండా వుండాలని, ఎండలు ఎక్కువగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో నర్సింహ, ఎఫ్ఏ కళమ్మ, తదితరులు ఉన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్ట్ గ్రామమైన నర్సంపల్లి గ్రామాన్ని సందర్శించి ఇండ్లు మంజూరైన వారు ఇప్పటివరకు ఇంక నిర్మాణం పనులు ప్రారంభించని వారిని త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుటకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

అన్నదాతల ఆదాయాభివృద్ధికై

వ్యవసాయ పరిశోధనలు

- కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

అన్నదాతల ఆదాయ అభివృద్ధికై శాస్త్రవేత్తలు వ్యవసాయ పరిశోధనలు సాగించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బిజినపల్లి మండలంలోని పాలెంలోని ప్రొఫెసర్ జయశంకర్ దక్షిణ తెలంగాణ వ్యవసాయ పరిశోధన ప్రాంతీయ కేంద్రంలోని ఆడిటోరియంలో మంగళవారం దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే కాలంలో వచ్చే వాతావరణ మార్పులకు అనుగుణంగా పరిశోధనలు, పరిశోధన ఫలితాల విస్తరణ, వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికల అమలు రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఉండాలని సూచించారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం చేపడుతున్న వివిధ వినూతన కార్యక్రమాలను గుర్తు చేస్తూ వ్యవసాయ విశ్వ విద్యాలయం అధికారులను అభినందించారు. ఈ ప్రాంత వాతావరణ పరిస్థితులకు అనువైన నూతన వంగడాలను, తక్కువ నీటి వినియోగం, తక్కువ కాల పరిమితి. తెగుళ్ల తట్టుకొని' అధిక దిగుబడినిచ్చే రకాలను అభివృద్ధి చేసి రైతులకు అందివ్వాలని వ్యవసాయ శాస్త్రవేత్తలను కోరారు. రైతులు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తూ వ్యవసాయాని లాభసాటిగా మార్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి, ఏడీఆర్ డాక్టర్ సుధాకర్, జేడీఏ సుచరిత, ఉమ్మడి జిల్లాలోని జిల్లా వ్యవసాయ శాఖ అదికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

200 మంది మహిళలకు ఉద్యోగాలు

- మరో 60మందికి ఇంటర్వ్యూ ప్రక్రియ పూర్తి
- ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపనీ ఇంటర్వ్యూలో సుంకిరెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి

ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఆయన సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 200 మంది వరకు మహిళలకు ఉద్యోగావకాశాలు పొందారు. తాజాగా మంగళవారం మరో 60 మంది మహిళలకు ఇంటర్వ్యూ ప్రక్రియ పూర్తి, 14 మంది సత్వరమే ఉద్యోగంలో చేరారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియలో తలకొండపల్లి మండలం నుంచి వెల్జాల్, మదాయపల్లి, చౌదర్‌పల్లి, మెదక్‌పల్లి, జంగారెడ్డిపల్లి గ్రామాల మహిళలతో పాటు కల్వకుర్తి మండలంలోని తాండ్ర, మార్చాల, వెల్దండ మండలంలోని పెద్దపూర్, ఆమనగల్లు మండలంలోని కర్కల్పహాడ్, ఆమనగల్, కడ్తల్, పంజుగుల, సిలార్పల్లి గ్రామాల నుంచి మహిళలు హాజరయ్యారు. మొత్తంగా 60 మంది మహిళలకు ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి చేసుకున్నారని, వీరిలో 14 మంది సత్వరమే ఉద్యోగంలో చేరగా, మిగతా 46 మంది వచ్చే వారం రోజులో ఉద్యోగాలలో చేరతారని తెలిపారు. ఇప్పటికే 200 మంది వరకు మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాతో అండగా పిలిచానని ఆయన తెలిపారు. ఇంతమంది మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా కొనసాగిస్తామని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్, రవి యాదవ్, శ్రీపతి, మహేష్, శ్రీను, కళ్యాణ్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని కాపాడేందుకు ముఖ్యమంత్రి నిలదీయాలి

- ప్రజల జీవితాలతో చెలగాటం తగదు
- చివరి శ్వాస వరకు పోరాడుతా
- మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ ఏదుల రిజర్వాయర్ నుంచి నల్గొండ జిల్లాకు అక్రమంగా నీటిని తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేయడం జరిగిందని దానిని అడ్డుకునేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ముఖ్యమంత్రిని నిలదీయాలని మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అధికార పార్టీ నేతలకు ప్రాజెక్టులపై అవగాహన లేదని ప్రజల కోసం పనిచేయకుండా స్వార్థం కోసం పని చేస్తున్నారని ఆరోపించారు.గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అన్ని అనుమతులను సాధించడం జరిగిందని 12లక్షల 30వేల ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూపొందించిన పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన రిటైర్డ్ ఇంజనీర్ ఆడిందే ఆటగా పాలకులు పనిచేస్తున్నారని ఎస్ఎల్‌బీసీ ద్వారా ఆ రెండు నియోజకవర్గాలకు సాగునీరు అందించొచ్చు అందుకు సంబంధించి గతంలో ముఖ్యమంత్రి జీవోను కూడా విడుదల చేశారని దానిని పక్కన పెట్టి నేడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి మంత్రులు ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు చేస్తున్న కుట్రల వల్ల ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతారని తీవ్ర ప్రమాదంలో పడే దుస్థితి నెలకొందన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడడం తగదని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ప్రాజెక్టులు పూర్తయి ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులకు సాగునీరు అందిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై అవగాహన కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రాజకీయాలు పదవులు శాశ్వతం కాదన్నారు. గతంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే ప్రయత్నం చేస్తే అప్పుడు అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు అడ్డుకున్నారని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు అర్థం రవి, బాలగౌడ్, లక్ష్మయ్య వెంకటస్వామి, అర్జునయ్యా, భీముడు, భీమయ్య విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

నేడు జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం మహత్మా జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు బుధవారం రాష్ట్ర శాసన మండలి చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు నీలం మధు ముదిరాజు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు నిర్వహకులు బీసీ సంఘం నాయకుడు గంగనమోని కిరణ్, దళిత బహుజన రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్‌లు మంగళవారం తెలిపారు.విగ్రహ ఆవిష్కరణకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి దాదాపు 10వేల మంది తరలివస్తారని అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి వచ్చే ప్రముఖులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వాహనాల పార్కింగ్, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రం, భోజనాల వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అధిక సంఖ్య పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పూలే విగ్రహావిష్కరణకు సబ్బండ వర్గాలు తరలిరావాలి..

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు సబ్బండ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంగళవారం బీసీ సంఘం మండల కార్యదర్శి అతినారపు బాల లక్ష్మయ్య సాగర్ కోరారు. అనగారిన కులాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకోవడం బడుగు బలహీన వర్గాల ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి గ్రామం నుంచి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలని కోరారు. సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించినట్లు సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఉన్న ఇండ్లు కూల్చారు

- పైలెట్ గ్రామంలో లబ్ధిదారుల పరేషాన్
- ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారుల ఆవేదన



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఊరుకొండ మండలంలో పైలట్ గ్రామంగా ఎంపిక చేయబడిన నర్సంపల్లి గ్రామంలో హడావుడిగా తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసిడింగ్ ఇచ్చారు, కానీ పనులు ప్రారంభించడంలో వెనుకబడ్డార ని బాధితులు ఏకుల ఇమామ్ బీ, పైళ్ళ కనకయ్య, దార అంజనమ్మలు మంగళ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తమకు ఇచ్చిన ప్రొసి డింగ్‌తో ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు మంజూరయ్యాయని తమకు ఉన్న ఇళ్ల ను తమతోనే కూల్చి వేయించారని వాపోయారు. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా మొదటి విడత ఎల్-1లో మంజూరు కాలేదని.. ఎల్-2లో, ఎల్-3లో మంజూరు అవుతాయని.. ఈ ముగ్గురి లబ్ధిదారుల విషయంలో కలెక్టర్‌కు నివేదికలు పంపామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో నర్సంపల్లి మాజీ సర్పంచ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్

నవతెలంగాణ -తెలకపల్లి

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యశంకర్ గౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని, సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా తక్షణమే అమలు చేయాలన్నారు. సమగ్ర పంటల బీమ పథకాన్ని అమలు చేయాలని, అతివృష్టి, అనావృష్టికి గురై నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంటలకు మద్దతు ధర అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

'పేద ప్రజలకు వరం సన్న బియ్యం పథకం'



నవతెలంగాణ- తెలకపల్లి

పేద ప్రజలకు వరం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకం అని మాజీ సర్పంచ్ మంద సుఖ జీవన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంద పర్వత్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండపల్లిలో సన్న బియ్యం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అందిస్తున్న ఈ పథకాన్ని లబ్ధిదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎం.రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో బీఆర్ఎస్ గెలుపనేది మర్చిపోవాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేశినేని పండిత్ రావు



నవతెలంగాణ-వంగూరు

గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోలేదా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజుకు తెలియదా అది మర్చిపోయి ఇష్టానుసారంగా వాఖ్యలు చేయటం సరియైన పద్ధతి కాదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేశినేని పండిత్ రావు హెచ్చరించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అచ్చంపేటను సిద్దిపేట లాగా తీర్చిదిద్దుతానని ప్రగల్భాలు పలికి అభివృద్ధి చేయనందుకే 50వేల పైచిలుకు మెజారిటీతో ప్రజలు సాగనంపారని అది గుర్తు చేసుకోవాలన్నారు. సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లిని పైలట్ ప్రాజెక్టు కింద సోలార్, పెద్ద రోడ్లు, అండర్ డ్రైనేజీ, గ్రామపంచాయతీ స్థలం డొనేట్, గ్రంథాలయం, బీసీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రసంగాలు చేయటం సరికాదన్నారు. సొంత గ్రామంతో పాటు అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందంటే సంతోషపడాలన్నారు. సోలార్ విద్యుత్తును పందిరి వలె ఉందనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ సురేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వేమారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, పులిజాల కృష్ణారెడ్డి, లాలు యాదవ్, బొజ్జ కృష్ణారెడ్డి, జనార్దన్, ఆర్యపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

'ప్లాస్టిక్ బియ్యం కాదు.. పోర్టిఫైడ్ బియ్యం'

నవతెలంగాణ- కల్వకుర్తి

ఇవి ప్లాస్టిక్ బియ్యం కాదు పోర్టిఫైడ్ బియ్యమని కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంలో ఒక క్వింటాలుకు ఒక కిలో పోర్టిఫైడ్ బియ్యం కలుపుతారని తెలిపారు. పోర్టిఫైడ్ బియ్యం గురించి అవగాహన కల్పిస్తూ మైక్రో న్యూట్రిషన్ సప్లిమెంట్స్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12, ఐరన్‌కు సంబంధించినవి ఉంటాయని, బియ్యం కడిగేటపుడు ఇవి నీటిలో పైకి తేలుతాయని, అనంతరం కొద్దిసేపటికి కరుగుతాయని తెలిపారు. దొడ్డు బియ్యం ఎక్కువగా ఎవరు తినకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలతో కూడిన అవగాహన రాహిత్యమని తెలిపారు. రేషన్ లబ్ధిదారులు ఇవి ప్లాస్టిక్ బియ్యం అనుకొంటున్నారని విటమిన్ల లోపం లేకుండా ఇవి తప్పక తినాలని సూచించారు. సన్న బియ్యం విషయంలో ఎలాంటి సందేహాలు అక్కరలేదని తహసీల్దార్ సూచించారు. ఎక్కడైనా సన్న బియ్యం పేరుతో నాసిరకం బియ్యం పంపిణీ చేస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ బస్సు స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొన్న సంఘటనలో కింగ్ఫిషర్ ప్రవీణ్ కుమార్ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేటకు చెందిన ప్రవీణ్ కుమార్ అతని స్నేహితుడు గోపికృష్ణతో కలిసి పెద్దాపూర్ గ్రామంలో వ్యక్తిగత పని నిమిత్తం బైక్‌పై బయలుదేరారు. శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి పై పెద్దాపూర్ గ్రామానికి చేరుకున్న ప్రవీణ్ కుమార్ పెద్దాపూర్ స్టేజి వద్ద గ్రామానికి వెళ్తుండగా స్టేజి వద్ద అప్పటికే అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిలిపి ఉండడానికి గమనించి మరోవైపు నుంచి గ్రామంలోకి వెళ్తుండగా హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న మరో ఆర్టీసీ బస్సు నిలిచున్న బస్సును ఓవర్టేక్ చేసి వారి వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ప్రవీణ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బైక్ పైన ఉన్న మరో వ్యక్తి గోపికృష్ణకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై కురుమూర్తి పరిశీలించి క్షతగాత్రునితో పాటు ప్రవీణ్‌కుమార్ శవాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య అక్షర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు కొడుకులు ఉన్నట్లు సమాచారం.

పంచాయతీ కార్యదర్శుని తొలగించాలి : నర్సంపల్లి గ్రామస్తులు

ఊరుకొండ మండలంలో పైలెట్ గ్రామంగా ఎంపిక చేయబడిన నర్సంపల్లి గ్రామంలో నిర్లక్ష్యంగా వివరించడం కాకుండా గ్రామస్తులను అసభ్యకర పదజాలంతో దూషిస్తున్న పంచాయతీ కార్యదర్శిని తమ గ్రామం నుంచి తొలగించాలని నర్సంపల్లి గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో ఇదివరకే మంజూరైన మరుగుదొడ్ల బిల్లులు లబ్ధిదారులకు అందకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అట్టి డబ్బులు వాపస్ పోయాయని, లబ్ధిదారులు చిమ్ముల మణెమ్మ, దార చంద్రమ్మ, ఎండీ.ఖయ్యూమ్, పోలే లక్ష్మయ్య, పులిమామిడి రజితలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కూడా అవకతవకలు జరిగాయని గ్రామస్తుల పాత ఇళ్లను కూల్చి వేశారు. గాని పనులు ప్రారంభించలేదని వాపోయారు. పలు విషయాలపై నర్సంపల్లి గ్రామ ప్రజలు గ్రామానికి వచ్చిన ఎంపీడీవో కృష్ణయ్యకు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. నిర్లక్ష్యంగా వివరించడమే కాక గ్రామస్తులను దూషిస్తున్న గ్రామ కార్యదర్శిని తొలగించాలని ఎంపీడీవోను వినతిలో కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, గ్రామ ప్రజలున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీంలతో..
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజు, రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారని, మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ప్రజలకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టీలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని, నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ తదితర వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయని, మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుంచి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలన్నారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటు గాళ్లు ఆశ చూపుతారన్నారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

అంబేద్కర్ జాతర మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - దామరగిద్ద

దామరగిద్ద మండలంలో అంబేద్కర్ మూడవ జాతర మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాములు, కందినపల్లి, నరేం దర్ మండల అధ్యక్షులు గా ఉడుమలగిద్ద భీంశప్ప ఉపాధ్యక్షులుగా నింగ రెడ్డిపల్లి రాములు , కానుకుర్తి ఆశప్ప , ప్రధాన కార్యదర్శి గా గతప్ప భరత్ , సహకార దర్శిగా లోకుర్తి రవీందర్, దామరగిద్ద రాజు , కోశాధికారిగా కంసాన్పల్లి బాలప్ప, ప్రచార కార్యదర్శిగా దామరగిద్ద అంజి సలాదారులుగా కేతనపల్లి అంజప్ప, దామరగిద్ద హనుమంతు, కేతనపల్లి గోపాల్ , సీఎం నరసింహ , మహాదేవ్ , జో షి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా జాతర కమిటీ గౌరవ అధ్యక్షులు చిన్నయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు గ్యాంగ్ అన్మంతు,ప్రచార జిల్లా ప్రచార కార్యదర్శి బర్ల ఆనంద్ , జిల్లా సహాయ కార్యదర్శి ఒత్తుగుండ్ల గజ్జలప్ప , మహిళా విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీ నాగమ్మ, మాజీఎంపీపీ బక్క నరసప్పల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు.

కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఈ నెల 3న నలుగురు వ్యక్తులు వెంకటేష్‌ను కిడ్నాప్ చేసిన కేసును పోలీసులు ఛేదించారు. ఫిర్యాదురాలు ఎరుకలి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. ఈనెల మూడో తేదీ రాత్రి అందాజా రాత్రి ఒంటిగంట సమయంలో భర్త పిల్లలతో నిద్రిస్తుండగా, వెంకటమ్మ బంధువులు చిన్న గంగన్న, జగన్నాథం అంజమ్మ , ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు గుడిసెలోకి అక్రమంగా ప్రవేశించి భర్త వెంకటేష్‌తో మీ అమ్మ మధ్యవర్తిగా ఉండి నాలుగు సంవత్సరాల క్రిందట హైదరాబాదులో ఎరుకల చంద్రకళకు లక్షన్నర డబ్బులు బాకీ అంజమ్మతో ఇప్పిచ్చినదని, గంగన్న అరుస్తూ అవి ఇప్పటికీ ఇవ్వలేదని ,మీ అమ్మకు కొడుకు అయినందున నీవే డబ్బులు చెల్లించాలని తన భర్త వెంకటేష్ గుడిసె నుంచి బయటికి లాగి వెంకటమ్మ అను నేను అడ్డుకోగా పక్కకు నెట్టి తన భర్తను కిడ్నాప్ చేసుకొని పారిపోయారని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు పట్టుకునే ప్రయత్నంలో కొనసాగుతుండగా, ఈనెల 7వ తేదీన పట్టణ శివారులోని పిన్నంచర్ల బస్ స్టేషన్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా మధ్యాహ్నాం ఒంటిగంట సమయంలో కారు టీఎస్ జీరో ఫైవ్ ఎఫ్ ఆర్ 2706 కారులో నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి కొద్ది దూరంలో ఆపగా అనుమానం వచ్చి పారిపోతుండగా పట్టుకొని విచారించగా పైన పేర్కొన్న నలుగురు నిందతులను అదుపులోని తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అట్టి నేరస్తులను రిమాండ్ నిమిత్తం వనపర్తికు ఓటుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శివకుమార్ ,ఎస్ఐ నరేందర్ నిందితులు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుంగ్-ఫూలో ..
మాస్టర్ వెంకటస్వామి ప్రతిభ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కుంగ్ -ఫూ బీ- డిగ్రీ బ్లాక్ బెల్ట్ టెస్ట్‌లో తాడూరు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల వెంకటస్వామి ప్రతిభ కనబర్చి పతకం సాధించారు. ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీలలో పెద్దపల్లి జిల్లా, ధర్మవరం మండలలో, డ్రాగన్-స్వర్డ్స్ కుంగ్-ఫు అకాడమీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన టెస్టుల్లో ప్రతిభ కనబరిచినందుకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్‌ను డ్రాగన్-స్వర్డ్స్ కుంగ్-ఫు అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు, చేతుల మీదగా బి-డిగ్రీ బ్లాక్ బెల్ట్-2 డాన్, లైసెన్స్, మెడల్స్ అందుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా, తాడూర్ మండలానికి చెందిన, దళిత కుటుంబంలో జన్మించిన ఎర్రోళ్ల వెంకటస్వామి. గత 25ఏళ్ల నుంచి కరాటే సెషన్‌లో, నైపుణ్యత మర్షాలర్ట్స్‌లో పొందుతూ, అనేక అవార్డులు పొందారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో అనేక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో కరాటే ఉచిత శిక్షను ఇస్తూ, బ్లాక్ బెల్ట్ తమతో విద్యానేర్చుకున్న వందలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. తాడూరు మండలం తరపున అంబేద్కర్ యువజన సంఘం ఎమ్మార్పీఎస్, స్వేరోస్ సం ఘం నాయకులు, సీనియర్ జర్నలిస్టు గడ్డం బంగారయ్య, బీఎంపీ పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కుందేటి మహేష్, వెంకటస్వామిని అభినందించి, ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

నేడు శిరసనగండ్ల రథోత్సవం

నవతెలంగాణ- చారకొండ

రాష్ట్రంలోనే అపరభద్రాదిగా పేరుగాంచిన శిరసనగండ్ల సీతా రామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం అభిషేకం అర్చనాదులు, నాగబలి పూర్ణహుతి జరుగుతుందని, రాత్రికి పెద్ద రథం (తేరు) బ్రహ్మోత్సవం నిర్వహించబడునని ఆలయ అర్చకులు లక్ష్మణ్ శర్మ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో మహా కళ్యాణం ఉత్సవం తరువాత అత్యంత వైభవంగా పెద్దరథోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. తేరును చూడడానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆలయ పూజారిలక్ష్మణ్ శర్మ కోరారు.

శోభాయాత్రకు రావాలని ఆహ్వానం

నవతెలంగాణ -కల్వకుర్తి

ఈనెల 12వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా కల్వకుర్తిలో జరిగే హనుమాన్ శోభాయాత్రకు హాజరుకావాలని కోరుతూ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్‌కు ఆహ్వానం కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అందజేశారు. ప్రతి ఏడాది కల్వకుర్తిలో హనుమాన్ శోభయాత్రను ఎంతో ఘనంగా నిర్వహిస్తామని ఆయనకు వివరించారు. శోభయాత్రకు తప్పనిసరిగా హాజరవుతానని ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చారు. ఆహ్వానించిన వారిలో హనుమాన్ నగర్ దేవాలయ కమిటీ, భక్త బృందం సభ్యులు ఉన్నారు.



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ - నారాయణపేట

రైతులకు మద్దతు ధర రావాలంటే నాణ్యమైన వరి ధాన్యం తేవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ ఆర్.శివారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ కౌన్సిలర్ మారుతి, సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే.. పోటీకి సిద్ధం

- ప్రజల కోసం పనిచేస్తా
- ఎమ్మెల్యే అంటే గౌరవం
- ఐక్యతా ఫౌండేషన్ ద్వారా .. పేదలను ఆదుకుంటున్నాం
- నవతెలంగాణతో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి









నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : క్రియా శీలక రాజకీయాలలోకి మీరు వస్తారని స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది మీరేమంటారు..?

సుంకిరెడ్డి : ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ప్రజా సేవ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నా. ఇక నుంచి రాజకీయాలలో ప్రత్యక్షంగా పాల్గొంటా. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశిస్తే. వచ్చే స్థానిక ఎన్నికలో నేను పోటీ చేయడానికి సిద్ధమే. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలసి పనిచేస్తా. నాకు ఎటువంటి బేషజాలు లేవు. ఆయనంటే అపూర్వ గౌవరం ఉంది. ప్రతి నిత్యం ప్రజల కోసం ప్రజల వెంట వారి శ్రేయస్సు కోసమే పనిచేస్తా.

నవ : మీరు ఇటీవల నిర్వహించిన జాబ్‌మేళా కంటి వైద్య శిబిరాలలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల ఫోటో పెట్టడం లేదనే విమర్శలపై మీ అభిప్రాయం..?

సుంకిరెడ్డి : ఇటీవల మేఘా జాబ్‌మేళా, శంకరాలయ ద్వారా ఉచిత కంటి నేత్ర చికిత్స శిబిరం నిర్వహించా. ఇది 100 శాతం ఐక్యతా ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నాం. టాస్క్ డైరెక్టర్ల పాత్ర ఇందులో ఏమాత్రం లేదు. టాస్క్ ద్వారా జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని అందులో ప్రోటోకాల్ పాటించడం లేదని చాలామంది విమర్శలు చేస్తున్నారు. ఇది సరైంది కాదు. తనను విమర్శలు చేస్తున్న వారే ప్రోటోకాల్‌ను తప్పుతున్నవారే విమర్శలు చేస్తున్నారు.

నవ : వ్యక్తి గత ఇమేజ్ పెంచుకోవడానికి పనిచేస్తే... పార్టీకి నష్టమని పలువురు విమర్శిస్తున్నారు కదా..?

సుంకిరెడ్డి : కల్వకుర్తిలో గత నాలుగు ఏళ్లుగా కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీతో తమ కుటుంబానికి విడదీయరాని బంధం ఉంది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి గౌరవించి తనకు టాస్క్ సీఓఓగా బాధ్యతలను అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత యువతకు ఉపాది రంగంవైపు దృష్టి మరల్చేలా చేశా. ఇంకా విద్య, ఉద్యోగం అందరికి రావాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నా. నేను పార్టీకి నిబద్దుడ నై పనిచేస్తున్నా. మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో పార్టీ భవిష్యత్తు దృష్ట్యా కల్వకుర్తి నుంచి ఇతరులను పోటీకి దింపుతున్నానని సీఎం అనగానే నేను పోటీ నుంచి తప్పుకొని కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకోసం అవిరళ కృషి చేశా. నేను పార్టీకి విధానాలకు వ్యతిరేకంగా పోటీ చేయడానికి సిద్ధపడలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకొని పోతూనే ఐక్యతా ఫౌండేషన్ డైరెక్టర్లు సైతం కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయించా. పార్టీ జీర్ణావస్థలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేశా. ఇప్పుడు అవకాశం ఇస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నా. వయసులో పెద్దవారు అనేక రంగాలలో అనుభవం ఉన్నవారు విమర్శలు చేయడం సరికాదు. సద్విమర్శలు చేస్తే స్వాగతిస్తా.

నవ : మీరు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే.. ఎమ్మెల్యేతో పాటు ఇతర వ్యక్తుల సహకారం ఏమేరకు ఉంటుంది..?

సుంకిరెడ్డి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవితో పాటు సీఎం రేవంత్‌రెడ్డి ఆశీర్వాదంతోనే ఎన్నికల్లో నిలబడతా. కాంగ్రెస్ కార్యకర్తలు కొండంత అండగాఉంటారు. స్థానిక ఎమ్మెల్యే అంటే గౌరవం, మక్కువ ఎక్కువే. మనుస్ఫూర్తిగా ఆయన్ని అభిమానిస్తా. ఆయన మద్దతుతో ముందుకు సాగుతా.

నవ : మరి ఈ గ్యాప్ ఎందుకు వస్తోంది..?

సుంకిరెడ్డి : ఎమ్మెల్యే పని ఆయన చేయాలి. ఒక నాయకుడిగా కార్యకర్తగా నా పని నేను చేయాలి అనేది నా ఆలోచన. ప్రతిదీ ఎమ్మెల్యేకు చెప్పలేం కదా ఆయన నియోజకవర్గం మొత్తం తిరగాల్సి ఉంది. వివిధ అవసరాల రీత్యా సెక్రటేరియట్‌కు పోవాల్సి ఉంటుంది. అందుకే మన పని మనం చేయాలి. ఆయన పనికి మనం అడ్డుకాకూడదు.

నవ : జాబ్‌మేళా వైద్యం అందించడం వంటి పనులు మీకు సంతృప్తి నిచ్చిందని అనుకుంటున్నారా..?

సుంకిరెడ్డి : ఆ మాట మిమ్ములను అడగాలి. అయిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే.. వారి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది వచ్చి అభినందనలు తెలుపుతున్నారు. మరీ ముఖ్యంగా మహిళల కళ్లలో సంతోషం వ్యక్తమవుతోంది. ఏసీ బస్సుల్లో ఉద్యోగం చేసి తిరిగి వచ్చిన వారి ఆనందం చెప్పనలవి కాదు. ఇక ఉచిత కంటి చికిత్స ద్వారా దాదాపు 10 వేల మందికి కంటి వైద్యం అందించా. వేలాది మందికి నాణ్యమైన వైద్యం కోసం అంబు లెన్సుల ఏర్పాటు చేశా. తద్వారా ప్రజలలో సంతోషం చూస్తుంటే నాకు అంతకంటే ఆనందం ఏముంటుంది.

నవ : మీరెలాంటి కార్యక్రమాలు నిర్వహించారు..?

సుంకిరెడ్డి : నిర్వహించే ఏ కార్యక్రమం నిలిపేసే ప్రసక్తే లేదు. ప్రతి ఏటా మర్చి 25న నాపుట్టిన రోజు జాబ్‌మేళా నిర్వహిస్తా. విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉద్యో గులు ఉద్యోగాల ఎంపికకు శిక్షణ ఇప్పించడంతో పాటు వారికి బూట్లు, బట్టలు ఇప్పించి ఉద్యోగంలో చేరడానికి నా ప్రయ త్నం చేస్తున్నా. పాఠశాలలో తాగునీరు, ప్రహరీ గోడలు, నిరుపేదలకు ఇండ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, దేవాలయాల పునరుద్ధరణ, కొత్త వాటిని నిర్మించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించా. బాలికలకు రుతు స్రావం సమస్యతో బాదపడేవారికి ప్యాడ్లు సరఫరా చేశాం.

నవ : యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి..?

సుంకిరెడ్డి : యువతలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయాలి. ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యతను పెంచుకొని ఉద్యోగాలను సాదించాలి. అందుకు తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యం పెంచడానికి స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విదంగా స్కిల్ యూనివర్సిటీ స్థాపించింది. స్కిల్ ఫాక్టరీ ద్వారా కంపెనీలకు అవసరమైన యువతను అందించే విదంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలి.

సన్నబియ్యం పంపిణీ

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలంలోని తీలేరు గ్రామంలో మంగళవారం తహసీల్దార్ అనిల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేవతమ్మ, కలిసి సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యాన్ని డబ్బులు పెట్టి కొనలేని నిరుపేద ప్రజలు తినాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.సుధాకర్ రెడ్డి, మండల సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, మరికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు కాటేకోట ఆంజనేయులు, అంజిరెడ్డి, గొల్ల కృష్ణయ్య, డీలర్ రవి గౌడ్, రామచంద్రయ్య, ప్రతాప్, బజారప్ప, వెంకట్ రెడ్డి, కొండన్న, ట్రైసన్ రఘు, బీ.వెంకటేష్, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మరికల్ మండల కేంద్రంలో పోటా పోటీగా సన్న బియ్యం పంపిణీ అప్పంపల్లి గ్రామంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, అనంత్ రెడ్డి, అప్పంపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

ఊట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో మంగళవారం రేషన్ కార్డుల లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.వెంకటేష్ డీలర్ బాల్‌రాజ్, నారాయణ గౌడ్, కేశవులు, మాజీ వార్డ్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి, నిడగవ్ రాజు, గ్రామ పెద్దలు గుడిసె రాజప్ప , పిరికి ఆశప్ప, అశోక్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బల్గెర గ్రామంలోని దిగంబరస్వామి జాతర సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, బాసు శ్యామల, హనుమంతునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం గద్వాల నియోజ కవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జీ బాసుహనుమంతు నాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ముందుగా బీక్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులతో కలిసి బ్యాట్ బాల్ చేతపట్టి తన క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటలపట్ల పట్టుదల పెరుగుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం క్రీడలకు అధిక ప్రాధాన్య ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, మద్దిలేటి, బాసు గోపాల్, వీరన్న, బొజ్జయ్య నాయుడు, బత్తలయ్య, సిద్దు, దోర్నాల వీరేష్, ఆంజనేయులు, రాజు గోపాల్, రాజు, వీరేష్, నాయుడు, జాను, క్రీడాకారులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హామీలను అమలు చేయడంలో ..
కేంద్రం ప్రభుత్వం విఫలం : సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్





నవతెలంగాణ - నారాయణపేట

బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బీ.రాము అన్నారు. మంగళవారం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల కార్యదర్శి బీ.నరసింహ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బీ.రాము హాజరై మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారాన్ని చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఒకవైపు రైతులు ఎంఎస్పీ చట్టం కోసం ఉద్యమిస్తుంటే, మరో వైపు కార్మికులు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికుల భద్రత కోసం వేతనాలకోసం ఉద్యమిస్తుంటే, కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా మోడీ సర్కార్ రాత పూర్వకంగా హామీ ఇచ్చి రైతాంగ సమస్యలు అమలుకు పూను కోలేద న్నారు. రైతుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించకపోగా ఆందోళన చేస్తున్న రైతులపై, రైతు నాయకులపై తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నారన్నారు. కార్మికుల పట్ల రైతుల పట్ల నిరంకుశంగా ఫాసిస్ట్ విధానాలు అమలు చేస్తున్నారని, మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా మారిందన్నారు. మత రాజకీయాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు, ప్రజా స్వామిక వాదులు వ్యతిరేకించాలని అన్నారు. ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి కే.కాశీనాథ్, ఏఐపీకేయూఎస్ జిల్లా కార్యదర్శి బీ.యాదగిరి, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పార్టీ టౌన్ కార్యదర్శి, కెంచ నారాయణలు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

ఆర్ఎస్ఎస్ , బీజేపీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 8న అఖిల భారత నిరసన దినంగా పాటించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్నికి సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు అధ్యక్షత వహించగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కిరణ్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లా డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కుల, మతాల మధ్య చిచ్చు పెట్టిస్తుందని అన్నారు.హిందుత్వ ఫాసిస్టు శక్తులచే అణిచివేతకు, దోపిడీకి గురవుతున్న అన్ని వర్గాల తర గతుల ప్రజానీకం దేశవ్యాప్తంగా మిలిటెంట్ ఉద్యమంలో బహిరంగంగా శక్తివంతంగా విధుల్లోకి రావా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మతతత్వ కార్పొరేట్ సంబ ంధాలను వేరు చేయడానికి ప్రతిఘటించడానికి ఓడించడానికి ఇదే ఏకైక మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ భూట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. భాస్కర్, రైతు సంఘం నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన న్యాయ మూర్తికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కన్యకా పరమేశ్వరి దేవస్థానంను సందర్శించారు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బీ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పసుపు కుంకుమ వారికి అందించి అమ్మవారి కరుణా కటాక్షాలు మీపై ఎల్లవేళలా ఉంటాయని వారన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శేష వస్త్రాన్ని బహుకరించి, దేవాలయ విశేషాలను వివరిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రావు, తాటికుంట మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు రవి , ఆచారి , ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ నరేందర్ శెట్టి , సింగనేడి నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

భౌతిక కాయానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కే.టీ.దొడ్డి మండలం ఈర్లబండ మాజీ ఉపసర్పంచ్ తండ్రి నరసింహులు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయా నికి పూలమాల వేసి, నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ హనుమంతు, వెంకటేష్ నాయుడు, గోపాల్ రెడ్డి, నరసింహులు, శ్రీరాములు, గోవిందు,నరసింహులు, రంగ స్వామి, చిన్నహనుమంతు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా త్రికూట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

మండలంలోని మార్చాల గ్రామంలో త్రికూట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు ప్రారంభమైన రథోత్సవం 10గంటల వరకు గ్రామంలో కొనసాగింది. రథోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తలసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ మార్చాల గ్రామ ప్రజలపైన ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని కోరుకున్నానని ప్రతి సంవత్సరం కళ్యాణం రథోత్సవం గ్రామ ప్రజలందరి సహకారంతో మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తామని అన్నారు. పురవీధుల్లో కళ నృత్యాలచే ఘనంగా ప్రజలందరికీ సహకారంతో ఊరేగింపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.



ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయండి
- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024-25 -యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపుకలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ ఛాంబర్‌లో రబీ యాక్షన్ ప్లాన్ పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఏప్రిల్ మూడో వారంలో ప్రారంభించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు. రైతు ల వద్దనుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పీ.ఎం.ఎస్ లో నమోదు చేయాలని, అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులు, పొరపాట్లు మళ్లీ జరగ కుండా జాగ్రత్త పడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంలో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావుగా కొనసాగించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 21ని రద్దు చేయాలని నిరసన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. పీజీ సెంటర్ గద్వాలలో కాంటాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులు మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంటాక్ట్ అధ్యాపకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని,హెచ్‌ఆర్‌ఏ, డీ, ఇంక్రిమెంట్‌లు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. యూని వర్సిటీ పీజీ గద్వాల సెంటర్ (పాలమూరు యూనివర్సిటీ), అధ్యాపకులు తరగ తులు బహిష్కరించి, నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం అదనపు డ్యూటీలకు రాజీనామా పత్రాలను పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ డా చవ్వా వెంకట్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ యునివర్సిటీ అధ్యా పకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ మహేందర్, డాక్టర్ గోపినాథ్ రాథోడ్ , వంగూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించిన విద్యార్థులు



గట్టులో..

నవ తెలంగాణ - గట్టు


ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా యూపీఎస్ రాయపురం విద్యార్థినులు మంగళవారం కేజీబీవీ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశం పాఠశాలల మధ్య వినూత్న పద్ధతులు సాంకేతి కతలను పంచుకుంటూ ఉత్తమ అభ్యాసాలను గుర్తిస్తూ, టీచర్ల సహకారంతో విద్యా ర్థులు నైపుణ్యాలను, జ్ఞానాన్ని పెంపొందించుకోవడంలో భాగంగా విద్యార్థినులు మెంటార్ టీచర్లైన రాజు సాగర్ , శ్రీను సహకారంతో పాఠశా లను సందర్శించి పాఠశాల ప్రయోగశాల, క్రీడా గది, డిజి టల్ క్లాస్ రూం, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ ఏరియా, ఎకో క్లబ్ ఏరియాను పరిశీలించారు. బాలి కా సాధికారత క్లబ్బు సమర్థవంతంగా నడుస్తుందని గెస్ట్ స్కూల్ నుంచి వచ్చిన విద్యార్థినులు, ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయురాలైన గుంటి గోపిలతకు ఆదేశాల మేరకు.. కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం చాలా బాగుందని మొత్తంగా పూర్తి స్థాయి సౌకర్యాలతో పాఠశాల ఆధునిక సాంకేతికత నైపుణ్యాలు పెంపొందించేదిగా ఉందని మెంటర్ టీచర్లు సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ టీచర్లు రేణుక,రేష్మ,అనురాధ,పుష్ప,కవితారాణి,అంజనమ్మ, స్వప్న పాల్గొన్నారు.

నవ తెలంగాణ- అలంపూర్

ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా ట్వినింగ్ ఆఫ్ స్కూల్ బృందం మంగళవారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అలంపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (న్యూ ప్లాట్స్) అలంపూర్ కాంప్లెక్స్ పరిధిలోని కాశాపురం గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ట్వినింగ్ ఆఫ్ గ్రూప్ బృందం 28 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, స్థితిగతులను, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను, క్లాస్ రూములో బోధించే బోధనను, సైన్స్ ల్యాబ్ , కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ కుకింగ్, డైనింగ్ హాల్, స్పోర్ట్స్ రూమ్, ప్లే గ్రౌండ్, డిజిటల్ క్లాస్ రూమ్స్,టీచర్స్, స్టాఫ్ రూమ్స్, మూత్రశాలు, మరుగుదొడ్లను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు సంబంధించిన సామర్థ్యం చర్చించారు. ఫీల్డ్ విసిటింగ్ వల్ల విద్యార్థులకు పాఠంశాల్లోని పలు అంశాలపై అవగాహన కలుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ధనుంజయ పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, స్థితిగతులను గమనించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సదుపాయాలను తరగతి గదుల్లో బోధించే బోధనను, సైన్స్ ల్యాబ్ , కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ కుకింగ్ , స్పోర్ట్స్ రూమ్, ప్లే గ్రౌండ్ ,ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, డిజిటల్ క్లాస్ రూమ్స్, స్టేజ్ టీచర్స్ స్టాఫ్ రూమ్స్ , వాష్‌రూమ్స్ అండ్ టాయిలెట్స్, ఒకేషనల్ విద్య కోర్సులలో భాగంగా బ్యూటీ వెల్ నెస్, రిటైల్ మార్కెటింగ్ సంబంధించిన విభాగాలను ,క్రాఫ్ట్,డ్రాయింగ్ విభాగాలను పరిశీలించి ఆయా కోర్సులకు సంబంధించిన ఉపాధ్యాయులతో ఇంటరాక్ట్ అయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత సర్కిల్స్, సైన్స్ సర్కిల్స్, ఆర్ట్, క్రాఫ్ట్,పాఠశాల యందు జరిగిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన స్టాల్స్‌ను ఆయా పాఠశాలల విద్యార్థులు తిలకించారు. విద్యార్థులు నూతన అంశాలలో ప్రేరణ పెంపొందించుకొని, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆసక్తి కనబరుస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎంశ్రీ సెల్ఫీ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమరవాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ నరేష్, వివిధ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, మల్దకల్, మల్దకల్ ఎస్సీ కాలనీ, మల్లెందొడ్డి,పెద్దొడ్డి, నీలిపల్లి ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


అలంపూర్‌లో..


మల్దకల్‌లో..

రాజీవ్ యువ వికాస పథకంలో రిజర్వేషన్లు

జోగులాంబ గద్వాల : నిరుద్యోగ, నిరుపేదలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు ప్రత్యేకంగా కేటాయింపులు చేశారు. ఈ పథకంలో దివ్యాంగులకు 5 శాతం, ఒంటరి మహిళలకు 25శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం కింద 21 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు వ్యవసాయ అనుబంధ రంగాలకు మాత్రం 21 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారు, ఆదాయ పరిమితి ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం రూ.1.5 లక్షలలోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షలలోపు ఉండాలని, ఒక్కో కుటుంబం నుంచి ఒక్కరే ఈ పథకానికి అర్హులని అన్నారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలు https.tsobmms.cgg.gov.in వెబ్సైట్‌లో ఈ నెల 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ (ట్రాన్స్పోర్ట్ స్కీం కొరకు), పట్టాదారు పాస్ పుస్తకం (వ్యవసాయ సంబంధిత స్కీం కొరకు), సదరం ధ్రువీకరణ పత్రం, వితంతు/ ఒంటరి మహిళల ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో జతపరిచి మండల పరిధిలోని ఎం పీడీవో కార్యాలయంలోను మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించాలని ఈ అవకాశాన్ని ఒంటరి మహిళలు దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు.

సిలిండర్ ధరలు తగ్గించాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - అలంపూర్

పెంచిన సిలిండర్ ధరలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ రాజు, జీకే ఈదన్న డిమాండ్ చేశారు. మంగళవారం పెంచిన సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని కోరుతూ సీపీఐ (ఎం) అలంపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఖాళీ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర రూ.50లు పెంచి ప్రజలపై భారం మోపడం సరికాదని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ ధరలు పెరగక పోయిన గ్యాస్ ధరలు పెంచి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు సమకూర్చుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ లీటరు పై రెండు రూపాయలు సుంకం పెంచడం వల్ల పరోక్షంగా ప్రజలపై భారాలు పడే అవకాశం ఉందని అన్నారు. దేశంలో ప్రజల కొనుగోలు శక్తి రోజు రోజుకు పడిపోతుందని, నిరుద్యోగం 8 శాతానికి పెరిగిందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన ప్రభుత్వం మూలికే నక్కపై తాటికాయ పడ్డ చందంగా గ్యాస్ ధరలు పెంచిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నరసింహ, ఆలీ అక్బర్, ఆశన్న, నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, శ్రీను, భాష, నిర్మల్, మల్లెం మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - మల్దకల్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ మంగళవారం అందజేశారు. గద్వాల మండలం బీరెల్లీ గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులైన హరిజన దేవన్న రూ.27,000లు, అడ్డకుల సంతోషమ్మకు రూ.27,900లు, శశికళకు రూ. 7000లు, రుకమ్మకు రూ.6500లు మొత్తం రూ.68,400ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, బీరెల్లి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయన్న,అనంతపురం రాజారెడ్డి,దౌదర్ పల్లి గోపాల్ వర్మ,పటేల్ శ్రీనివాసులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, రహీం, ఏఫోన్, దేవన్న, అయ్యప్ప, నర్సింహులు, పరుశరాము తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - రాజోలి

ఉండవెల్లి మండలం అల్లంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సకాలంలో బ్యాంక్ ఖాతాలో జమ చేసుకోవాలన్నారు. అయిజ ఉమ్మడి ఇటిక్యాల మండలాలకు చెందిన 88 మంది లబ్ధి దారులకు రూ. 20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలి : సీడీపీఓ

నవతెలంగాణ - గట్టు

గర్భిణులు, బలింతలు, కిశోరబాలికలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ హేమలత అన్నారు. మంగళవారం పోషక పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 22 వరకు ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో షెడ్యూల్ ప్రకారం పోషణ్ పక్వాడ కార్యక్రమంను 15 రోజుల పాటు జరుపుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు రక్తహీనత గురికాకుండా ఉండేందుకు పోషకాహారంపై వివరించారు. ప్రతి రోజు జరుపుకునే పోషణ్ పక్వాడ, ప్రీస్కూల్ కార్యక్రమాలు, చిరు ధాన్యాలు,తడి, పొడి చెత్త. నీటి నిల్వలు, చిన్నారుల బరువుపై స్వయంసహాయక సంఘాలతో పాటు ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.


గట్టులో..

నవతెలంగాణ - మల్దకల్

విధిగా గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి సూచించారు. మంగళారం మండల కేంద్రంలోని ఆరవ అంగన్వాడీ కేంద్రం ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో గర్భిణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్యంపై 1000 రోజుల ప్రాముఖ్యత, గర్భిణుల్లో కచ్చితమైన బరువు పెరుగుదల, 2 సం రాల లోపు వయసు గల పిల్లల సంరక్షణలపై ఆరోగ్య సల హాలు, సూచనలు ,పోషకాహార జాగ్రత్తలు పాటించాలని ఆ కాలనీ వాసులకు వివరించారు. "పోషణ పక్షం" కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల బరువులు ఎత్తులు చూశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్ , చైల్డ్ లైన్ ప్రకాష్ , బ్లాక్ కోఆర్డినేటర్ శశికళ, అంగన్వాడీ టీచర్స్ సురేఖమ్మ, లక్ష్మీ రంగమ్మ, మహేశ్వరమ్మ, నవీన, పుష్ప, సునీత, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఎర్రవల్లిలో గ్రామ స్థాయి బాలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా చైల్డ్ ప్రాజెక్టు డెవలప్మెంట్ ఆఫీసర్ సుజాత హాజరై మాట్లాడుతూ పిల్లల కోసం రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేకమైన హక్కులు కలిగి ఉన్నారన్నారు. బాలల హక్కులు, బాలల చట్టాలు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. జీవించే హక్కు , రక్షణ పొందే హక్కు , అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కు తదితర హక్కులపై అవగాహన కల్పించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలపై బాలింతలు ,గర్భిణీలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి జోగు రవి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బాలల హక్కులను కాపాడాలని , పిల్లల హక్కులను వారు పొందే విధంగా చూడాలని అన్నారు. చిన్నారుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాల్య వివాహల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిర్మూలించడం కోసం ప్రభుత్వం అందించే వంటి సంక్షేమ పథకాలను వివరించారు. బాల్య వివాహం చేసుకోవడం వల్ల కలిగే నష్టాలు, సమస్యల అవగాహన కల్పించారు. బాలలపై లైంగిక వేధింపుల చట్టం ప్రకారం అమ్మాయిలపై ఎవరైనా లైంగిక వేధింపులు పాల్పడినట్లయితే వారికి కనీసం ఏడు సంవత్సరాల వరకు జైలుశిక్ష ఉంటుందన్నారు. కౌమార దశలో వచ్చే శారీరక ,మానసిక వికాసంలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని కోరారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎవరైనా పని లో పెట్టుకున్నట్లైతే చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారం.. శిక్షార్హులవుతారన్నారు. పిల్లలందరూవ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. ప్రభుత్వం అమ్మాయిల కోసం ప్రభుత్వం అందించే ఉచిత విద్య వసతి సౌకర్యాలపై సూచించారు. పిల్లలు హింసలకు వేధింపులకు గురవు తున్నట్లయితే 1098,100టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలుపాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 24/7 పిల్లలెక్క రక్షణ కోసం పనిచేయడం జరుగు తుందన్నారు. 1098 కి కాల్ చేసినట్లయితే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్ర మంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రంగన్న, పాఠశాల ఉపాధ్యా యులు భాగ్యలక్ష్మి, మహేశ్వరి, అంగన్వాడీ టీచర్లు, సుజాత ,సువర్ణ, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఇటిక్యాలలో..


మల్దకల్‌లో..

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని..
మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవ తెలంగాణ- అలంపూర్

మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌ నుంచి మెయిన్ బజార్ వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అలంపూర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ విగ్రహం నుంచి మెయిన్ బజార్ వరకు ఒక్క స్పీడ్ బ్రేకర్ లేదని, దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో చాలాసార్లు అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శారదా కాన్వెంట్, గురుదేవ్ పాఠశాలలు ఉన్నాయని, పాఠశాల సమయాల్లో విద్యార్థు లతో రోడ్డు రద్దీగా ఉంటుందని, రోడ్డుకు ఇరువైపులా రోడ్డుపై ఎక్కడికి అక్కడ వాహనాలు ఆప డంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గాంధీ విగ్రహం నుంచి మె యిన్ బజార్ వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి స్కూల్ జోన్‌గా ప్రకటించాలని, అక్కడక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. గతంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ఇమాంపురంలో స్కూల్ విద్యార్థి రోడ్డు దాటుతూ ప్రమాదానికి గురై చనిపోయాడని గుర్తు చేశారు. గాంధీ విగ్రహం నుంచి మెయిన్ బజార్ రోడ్డులో కూడా చిన్న చితక ప్రమాదాలు జరుగుతున్నాయని, పెద్ద ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, లేనిచో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారుకీ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

నవతెలంగాణ- అలంపూర్

హైదరాబాద్ నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది మహమ్మద్ ముత్తబా ఆలీపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం అలంపూర్ జూనియర్ సివిల్‌కోర్టు వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సంద ర్భంగా గవ్వల శ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. న్యాయవాదులపై దాడులు పెరుగు తున్నాయని, దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీధర్ రెడ్డి, కే.వీ తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, ఏ మధు, ఈదురు భాష, గజేంద్ర గౌడ్, టీవీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో నీటి శుద్ధి యంత్రం



నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ డెవల ప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో నీటి శుద్ధి యంత్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆంజనేయరెడ్డి, ఎస్ఐ నందికర్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ విద్యార్థినీ, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరందించాలన్న సదుద్దేశంతో నీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ సురేష్ ,ఎంపీడీవో ఆంజనేయరెడ్డి , ఎస్ఐ నందికర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత ,మండల నోడల్ ఆఫీసర్ నరేష్ , సెక్టోరియల్ అధికారి అంప య్య, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు, ముజీబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎంపీడీవో చెన్నయ్య మంగళవారం పరిశీలించారు. ఒక్కొక్క షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎంత అద్దె చెల్లించారని అడిగి తెలుసుకున్నారు.ఎవరైతే అద్దె చెల్లించకుంటే వారికి నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయత్ ఆఫీసర్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

6

ఉమ్మడి మహబూబ్‌నగర్

బుధవారం | ఏప్రిల్ 09.2025 | www.navatelangana.com

తండ్రిపై కొడుకు దాడి

- మైబమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట.. మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన దండు బాలయ్య పై అతని కొడుకు మొగులయ్య తాగిన మైకంలో గొడవ పడి దాడి చేస్తున్నాడని బాలయ్య కూతురు ఏనుగొండ మైబమ్మ విడిపించడానికి వెళ్ళగా తనపై కూడా దాడి చేసి గాయపరిచాడని అతని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించారు.ఈ సందర్భంగా మైబమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

దాడి చేసిన వ్యక్తిపై ఫిర్యాదు.

మండల కేంద్రానికి చెందిన మాందువాద సురేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన లలిత ఆమె తల్లి లక్ష్మి ఇద్దరినీ ఉద్దేశపూర్వకంగానే దాడి చేసి గాయ పరిచాడని అతని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లలిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో వెంటిలేషన్ కొనసాగింపు

- మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ కొనసాగింపు,
- సొరంగంలోని ఊట నీటిని పంపుల ద్వారా బయటకు పంపింగ్,
- టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీ, సొరంగ ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు 46 రోజులుగా సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.మంగళవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఇన్లెట్ 1 వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ వల కొనసాగుతున్న సహాయక చర్యల గురించి ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వివరించారు. ప్రమాద ప్రదేశంలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా, మిగిలిన ప్రదేశమంతా సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మట్టి తవ్వకాలు చేపడుతూ, ఐదు ఎస్కావేటర్ ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ బయటకు తరలిస్తున్నట్లు,మట్టి తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న టీబీఎం స్టీల్ భాగాలను దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సహాయక బందాలు నిరంతరం కత్తిరిస్తూ, లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు. సొరంగం లోపల నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేపడుతూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, ఎస్‌డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారీ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణపై అధికారుల విచారణ





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట మండలంలోని చౌడూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ పై చుట్టుపక్కల రైతులు హైకోర్టుకు పోయిన విషయంపై సంబంధించిన క్రషర్ మిషన్ పై పోల్యూషన్ బోర్డు రాష్ట్ర ఏఈఈ దివ్య , మైనింగ్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ గోవిందరాజు అక్కడ వచ్చి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు రైతులు హైకోర్టు కు వెళ్లిన సందర్భంగా హైకోర్టు ఆదేశించడంతో మంగళవారం క్రషర్ మిషన్ దగ్గరకు వచ్చి ఫిర్యాదును సంబంధించిన వివరాలను గురించి ఆరా తీశారు .రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని క్రషర్ మిషన్ నుంచి వచ్చే చిన్న చిన్న రాళ్ల ద్వారా తమకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని దుమ్ము ధూళి పొగ ద్వారా పంటలకు హాని కలుగుతుందని కొందరు రైతులు వచ్చి సంబంధించిన అధికారులకు చెప్పుకున్నారు గతంలో కలెక్టర్కు పోల్యూషన్ బోర్డు అధికారులకు తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రైతులు సంబంధించిన అధికారులకు మరోసారి తెలుపుకున్నారు కార్యక్రమంలో మైనింగ్ జిల్లా అధికారి సంజయ్ కుమార్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ గిర్దావారు కిరణ్ కుమార్ సర్వేయర్ అమీనుద్దీన్ సిబ్బంది ఏసురత్నం గ్రామస్తులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అధికారులు హైకోర్టుకు ఎలాంటి రిపోర్ట్ ఇస్తారో వేచి చూడాల్సిందేనని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

శ్రీశైలం ముంపు బాధితుల సమస్యలపై..

మరో పోరాటానికి సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి



"ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు... మూడు జీవోలు ఇచ్చారు.. దాదాపు 37 ఏళ్లు దాటింది... అయినా పాలకులు ప్రభుత్వాలు శ్రీశైలం ముంపు బాధితులను ఆదుకోవడంలో, ఉద్యోగ కల్పనలో వారికి మొండి చేయిచ్చారు. దీనితో శ్రీశైలం ముంపు బాధితుల సమస్యలపై మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది " అని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన నవ తెలంగాణకు శ్రీశైలం ముంపు నిర్వాసితుల సమస్యలపై పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. శ్రీశైలం జల విద్యుత్ కేంద్రం నిర్మాణానికి అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు అభయం మేరకు అప్పటి ఉమ్మడి రాష్ట్రం ప్రజలు, నేటి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని కొన్ని మండలాల ప్రజలు శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు కోసం ఇండ్లు, భూములతో పాటు ఏకంగా గ్రామాలనే ప్రభుత్వానికి అప్పగించి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఎన్టీఆర్ తదనంతరం చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొణిజేటి రోశయ్య నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు లు ముఖ్యమంత్రిగా వచ్చి పోయారే తప్ప, శ్రీశైలం ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించలేక పోయారని ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం సర్వం దానం చేసిన శ్రీశైలం జల విద్యుత్ ముంపు నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ 1986 ఏప్రిల్ 15వ తేదీన జీవో ఎంఎస్ నెంబర్ 98 ని ఆనాటి ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు. అలాగే 2014 మే 17వ తేదీన జీవో ఎంఎస్ నెంబర్ 68ని, 2020 డిసెంబర్ 28వ తేదీన జీవో ఎంఎస్ నెంబర్ 48 ని బాధితులకు న్యాయం చేస్తా మంటూ రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయా ముఖ్యమంత్రిలు జీవో లు ఇవ్వడానికే తప్ప అమలు చేయడానికి వారి చేతకాలేదని అన్నారు. అప్పట్లో ప్రాజెక్టు నీటి మునుకకు సంబంధించి అలంపూర్ నియోజకవర్గంలో 68 గ్రామాలు కొల్లాపూర్ నియోజక వర్గంలో 16 గ్రామాలు, వనపర్తి నియోజకవర్గం లో నాలుగు గ్రామాలు నీటి మునుకకు గురయ్యాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ ప్రాంతం ఆత్మకూరు నియోజకవర్గం లో దాదాపు 70 గ్రామాల వరకు, ప్రస్తుతం గద్వాల జిల్లాలోని మరో 10 గ్రామాల వరకు ముంపునకు గురయ్యాయని తెలిపారు. సుదీర్ఘకాలం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శ్రీశైలం ముంపు నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ పోరాటాల ఫలితంగా జీవో ఎంఎస్ నెంబర్ 98 ప్రకారం 120 మందిని గుర్తించి వారికి 2008-09 మధ్య కాలంలో 50 మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అందరికీ న్యాయం జరగాలని కోరుతూ 2008లో గడ్డ బస్వాపురం నుంచి హైదరాబాద్ వరకు సిపిఎం కు చెందిన ఐదు మంది నాయకులతో 450 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ధర్నా చేపట్టామని తెలిపారు.అప్పటి ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు, కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి ఎం డి జబ్బార్ ఆధ్వర్యంలో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి మేము రాండం అందజేశా మన్నారు. సీఎం స్పందన మేరకు ఇరిగేషన్ శాఖ చీఫ్ కు సీఎం లెటర్ రాశారని, 2009లో భారీ వర్షాలకు వైఎస్ఆర్ చనిపోవడంతో ఆ సమస్య మూల పడిందన్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సీఎం గా బాధ్యతలు చేపట్టాక 158 మందికి నీటిపారుదల శాఖలో రాయలసీమ ప్రాంతంలో విధులు నిర్వహించేందుకు లష్కర్ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. డిగ్రీలు పీజీలు చేసిన తమకు ఈ ఉద్యోగాలు కాంట్రాక్టు పద్ధతిలో కరెక్ట్ కాదని కొందరు మానేశారని కొంతమంది చనిపోయారని తెలిపారు.

రెండో దశ పోరాటం...

శ్రీశైలం ముంపు నిర్వాసితులకు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన న్యాయం జరగడం లేదని సిపిఎం ఆధ్వర్యంలో అలంపూర్ నుంచి మహబూబ్నగర్ వరకు రెండో దశ పోరాటాన్ని చేపట్టామని ఎండి జబ్బార్ తెలిపారు. అన్ని పార్టీలకు సంబంధించిన ప్రజా సంఘాలు నిరుద్యోగులు ఆధ్వర్యంలో 100 మంది పాదయాత్ర చేసి నిరోధక దీక్షలు ఐదు రోజులు చేపట్టారని గుర్తు చేశారు. అప్పటి కలెక్టర్ గిరిజ శంకరుని కలసి మెమోరాండం ఇవ్వగా మళ్లీ సర్వే చేసి 4000 మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. ఈ నాలుగు వేల మందిలో మళ్లీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆనాటి ప్రభుత్వం వనపర్తి నాగర్ కర్నూల్ జోగులాంబ గద్వాల జిల్లాల కలెక్టర్లతో కమిటీ వేసి బాధ్యతలను అప్పగించడంతో 1838 మందిని గుర్తించారని తెలిపారు. అయినా గుర్తింపు దారులకు ఉద్యోగాలు రాలేదని మండిపడ్డారు.

సీఎం రేవంత్ రెడ్డి హామీ నిలబెట్టుకోవాలి

గత ప్రభుత్వాలు శ్రీశైలం ముంపు నిర్వాసితులకు న్యాయం చేయలేకపోయాయని, తాము అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన నాటి ప్రతిపక్ష నేత నేటి సీఎం రేవంత్ రెడ్డి అయినా ముంపు బాధితులకు ఉద్యోగ అవకాశాలు, ఇండ్లు, భూములు కల్పించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఎం డి జబ్బార్ డిమాండ్ చేశారు.

నిర్వాసితులకు ఇచ్చింది 216 ఉద్యోగాలే..

శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు ముంపు నిర్వాసితలందరికీ ఆనాటి నుంచి నేటి వరకు వివిధ దశల్లో సర్వేలు లబ్ధిదారుల గుర్తింపు అనంతరం ఇప్పటివరకు కేవలం 216 ఉద్యోగాలను మాత్రమే ఇచ్చారని ఆయన తెలిపారు. లష్కర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు నిరుద్యోగులకు ఇవ్వడంతో ఆంధ్ర ప్రదేశ్ లో పనిచేయలేక ఖర్చులు పెరిగి జీతాలు చాలక చాలామంది మానేశారని తెలిపారు. వారి సమస్యలను పరిష్కరిస్తానన్న నాటి సీఎం కేసీఆర్ హామీ నీటమునగడంతో వనపర్తి కోర్టులో కేసులు కూడా వేశారని గుర్తు చేశారు.

మరో పోరాటానికి సిద్ధం

శ్రీశైలం జల విద్యుత్ ముంపు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ మరో పోరాటానికైనా సిద్ధమవుతామని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ టి జబ్బార్ తెలిపారు. ముంపు నిర్వాసితులందర్నీ ఏకం చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ముందుకు సాగుతామని, ప్రభుత్వం స్పందించి అందరికీ న్యాయం చేసే వరకు విశ్రమించబమని ఆయన హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట..మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన కావలి సత్యం తన పంట పొలాల్లో క్రిమి సంహారక మందులు పంటలకు పిచికారి చేస్తుండగా మూతికి మాస్క్ పెట్టుకోకుండా అలానే పిచికారి చేయడంతో క్రిమి సంహారక మందు ముక్కులోంచి నోట్లోంచి లోపలికి పోయి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు అని అతని కొడుకు కావలి ప్రవీణ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తన తండ్రి చనిపోవడానికి క్రిమి సంహారక మందు వికటించి చనిపోయారు అని ఫిర్యాదు లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

జాతీయ రహదారి పక్క చిలరేగిన మంటలు..

- కాలిన హరితహారం చెట్లు..
- ఫైర్ ఇంజన్ తో మంటలు అర్పించిన పంచాయితీ అధికారులు..

నవతెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల కేంద్రంలో కొట్రా గేట్ వెల్దండ మార్గమధ్యలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పక్క వెంబడి సోమవారం మధ్యాహ్నం చెలరేగిన మంటలతో హరితహారం చెట్లు దగ్ధమయ్యాయి. జాతీయ రహదారి వెంబడి మంటలు చేరరేగి హరితహారం చెట్లు కాలిపోతున్నాయని సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీ ఓ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి గిరీ లు ఫైర్ ఇంజన్ కు సమాచారం అందజేసి ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పారు. వేసవికాలం కావడంతో మంటలు చేలరేగే అవకాశం ఎక్కువగా ఉందని అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.